www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 12-05-2023 సంపుటి : 04 సంచిక : 224 పేజీలు : 4 వెల : రూ 3-00

# అమరావతి రైతులకు ఏపీ సర్కార్ మరో షాక్

## అమరావతి రాజధానిలో 268 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ

అమరావతి మే 11 రాజధాని అమరావతి రైతులకు ఏపీ సర్కార్ మరో షాక్ ఇచ్చింది. ఇప్పటికే ఆర్ - 5 జోన్‌లో (ఖీ-5 జీనీనివ) 1,134 ఎకరాలను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్న సర్కార్.. ఇప్పుడు తాజాగా మరికొన్ని ఎకరాలను కేటాయిస్తూ జీవో జారీ చేసింది. అమరావతి రాజధానిలో 268 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. గురువారం ఉదయం పురపాలక శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ఈ జీవోను జారీ చేశారు. యన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు 168 ఎకరాలు, గుంటూరు కలెక్టర్‌కు 100 ఎకరాలు కేటాయిస్తూ జీవో విడుదలైంది. రాజధానిలోని బోరుపాలెంలో 2 ఎకరాలు, పిచుకల పాలెంలో 20 ఎకరాలు, అదే గ్రామంలో వేరే బ్లాకులో 81 ఎకరాలు, అనంతవరం లో 64 ఎకరాలు, నెక్కల్లులో వంద ఎకరాలను పేదలకు ప్రభుత్వం కేటాయించింది. సీఆర్డీఏ కమిషనర్ అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకం కింద ఇళ్ల స్థలాలను కేటాయించాలని నిర్ణయించింది. ఈ మేరకు యన్టీఆర్, గుంటూరు, జిల్లాల కలెక్టర్‌లకు ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.ప్రభుత్వ నిర్ణయంపై రైతుల ఆగ్రహం...అయితే ప్రభుత్వ తాజా నిర్ణయంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో 1,133 ఎకరాలను రాజధానియేతర పేదలకు కేటాయింపుపై ఒకపక్క సుప్రీంకోర్టులో కేసు నడుస్తుండగానే.. తాజాగా మరో 268 ఎకరాలను పంచేందుకు సిద్ధమవడం పట్ల మండిపడుతున్న పరిస్థితి. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల యంత్రాంగాల నుంచి అర్హులైన వారికి ఇళ్ల పట్టాలను అందించేందుకు సోమవారం ప్రతిపాదనలు వచ్చీ రాగానే మంగళవారం సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఆమోదించడం గమనార్హం. రాజధానిలోని ఎస్-3 జోన్‌లో ఉన్న బోరుపాలెం, పిచ్చుకలపాలెం, అనంతవరం, నెక్కల్లు గ్రామాల్లోని 268 ఎకరాల భూములకు ధర కట్టి విక్రయించేందుకు తమ సమ్మతిని తెలియచేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పథకం ప్రకారం రాజధాని విధ్వంసానికి పూనుకున్న ప్రభుత్వం.. అందుకు ఇళ్ల స్థలాల అంశాన్ని వ్యూహాత్మకంగా వాడుకుంటోంది. రాజధాని నగరంలో వివిధ అవసరాల కోసం కేటాయించిన భూములను వరుసగా ఇళ్ల పట్టాల పంపిణీ పేరుతో పంపకానికి సిద్ధం చేస్తోంది. రెండు జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి వచ్చిన మౌఖిక ఆదేశాలు, ఒత్తిళ్ల మేరకే సోమవారం సీఆర్‌డీఏ కమిషనర్‌కు అదనపు భూముల కోసం లేఖలు వెళ్లినట్లు తెలుస్తోంది .ఎన్టీఆర్ జిల్లా పరిధిలో కొత్తూరు తాడేపల్లిలో రైతుల నుంచి తీసుకున్న దాదాపు 100 ఎకరాల భూములకు సంబంధించి ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదు. ఈ 100 ఎకరాల భూములను స్వాధీనం చేసుకోవడంతో పాటు 90 రోజుల పట్టాల కార్యక్రమంలో భాగంగా అదనంగా వచ్చిన 50 వేలకు పైగా దరఖాస్తులకు సంబంధించి 800 ఎకరాల భూములు కావాలని గతంలో ప్రతిపాదించగా.. దానికి ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ రాలేదు. ఇప్పుడు ఎస్-3 జోన్‌లో 268 ఎకరాల కోసం ప్రతిపాదనలు రాగానే.. కమిషనర్ వాటిని విక్రయించడానికి ధర కట్టి ప్రభుత్వానికి పంపారు. ఎస్-3 జోన్ అంటే మల్టీపర్పస్ అవసరాలకు నిర్దేశించిన భూములు.నాశనం చేయాలనే సంకల్పంతో ఇలా...అంతర్జాతీయ రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేసే క్రమంలో భవిష్యత్‌లో ఎలాంటి అధునాతన ప్రాజెక్టులను తలపెట్టినా.. ఎలాంటి నిర్మాణాలు చేయాల్సి ఉన్నా, ఎలాంటి అవసరాలు వచ్చినా ఈ జోన్‌లోని భూములనే ఉపయోగించుకోవలసి ఉంది. అయితే రాజధాని అభివృద్ధిని నాలుగేళ్ల కిందటే ఆపేసి... దానిని నాశనం చేయాలని సంకల్పించిన జగన్ సర్కారు కావాలనే ఇప్పుడు ఎస్-3 జోన్ భూములను లక్ష్యంగా చేసుకుంది. రెండు జిల్లాల కలెక్టర్లు తమ లేఖలో అత్యవసరం (మోస్ట్ అర్జంట్) అని పేర్కొనడం, సీఆర్‌డీఏ కమిషనర్ అంతే వేగంగా స్పందించి ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిపోయాయి. బహుళ ప్రయోజనాల అవసరాల కోసం నిర్దేశించిన ఎస్-3 జోన్‌లో ఎకరం ధర రూ.4.1 కోట్లని ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జరిగిన 33వ సీఆర్‌డీఏ సమావేశంలో నిర్ణయించారు. ఇప్పుడు అందులో 6 శాతం ధరకే అంటే.. ఎకరా రూ.24.40 లక్షల చొప్పున 268 ఎకరాలను ప్రభుత్వానికి విక్రయించాలని సీఆర్‌డీఏ నిర్ణయించింది. 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా ఇళ్ల పట్టాల కోసం తీసుకుంటున్నందున మౌలిక ధరలో ఆరు శాతానికే విక్రయించడానికి నిర్ణయించినట్లు సీఆర్‌డీఏ పేర్కొంది. ఎన్టీఆర్ జిల్లా నుంచి 168 ఎకరాలకు ప్రతిపాదన రాగా.. బోరుపా



లెంలో 2.05 ఎకరాలు, పిచ్చుకల పాలెం లో 20.47 ఎకరాలు, పిచ్చుకల పాలెం లోనే మరో 81.09 ఎకరాలు, అనంతవరం లో 64.39 ఎకరాలు కేటాయించారు. అలాగే గుంటూరు జిల్లా పరిధిలో నిర్దేశించిన వంద ఎకరాలను నెక్కల్లు గ్రామంలో కేటాయించింది. ఎన్టీఆర్ జిల్లాకు నిర్దేశించిన 168 ఎకరాలకు రూ.41.33 కోట్లు, గుంటూరు జిల్లాకు నిర్దేశించిన 100 ఎకరాలకు రూ. 24.60 కోట్లు.. మొత్తంగా 268 ఎకరాలకు రూ.65.93 కోట్లుగా సీఆర్‌డీఏ లెక్క గట్టింది.మా త్యాగాలతో జగన్ సర్కార్ పరిహాసం: రైతులుగతంలో ఆర్-5 జోన్‌లో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన 50 వేల మందికి అమరావతి రాజధానిలో ఫైనాన్షియల్ సిటీ కోసం నిర్దేశించిన 1,133 ఎకరాల భూములను కేటాయించారు. తుళ్లూరు మండలం, ర్యాపిడ్ గ్రోత్ ఏరియా అయిన మంగళగిరి మండలం పరిధిలోని 1,134.58 ఎకరాల భూము లను ఆర్-5 జోన్ పరిధిలోకి తీసుకొచ్చారు. భవిష్యత్‌లో రాజధాని అమరావతి అభివృద్ధి జరుగకుండా.. చేయలేని విధంగా అడ్డంకులు సృష్టించడమే ప్రభుత్వ ఎత్తుగడగా రైతులు భావిస్తున్నారు.

# సిఎం జగన్‌తో అంబటి భేటీ





అమరాతి,మే11 : ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ కు ఆడుతున్న క్రికెటర్ అంబటి రాయుడు తాడేపల్లిలో సీఎం జగన్ కలిశారు. బుధవారం రాత్రి మ్యాచ్ ఆడిన ఆయన ఉదయం తాడేపల్లిలో సీఎం జగన్ ను కలవడం ఆసక్తికరంగా మారింది. ఆయన ఇటీవలి కాలంలో సీఎం జగన్ ను ప్రశంసిస్తూ వరుసగా ట్వీట్లు చేస్తున్నారు. రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి ఉందని కొన్ని మీడియా సంస్థలకు చెప్పారు. అలాగే క్రికెట్ అకాడెమీ కూడా పెట్టాలనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. ఈ క్రమంలో సీఎం జగన్ తో భేటీ చర్చనీయాంశ మవుతోంది. అంబటి రాయుడు ఈ పేరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మన దేశంలో సినిమా, క్రికెట్ స్టార్లకు ఉన్నంత క్రేజ్ ఎవరికీ ఉండదు. ఇక లోకల్ టాలెంటెడ్ ప్లేయర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అంబటి రాయుడు.. అనుకున్న విధంగా అంతర్జాతీయ స్థాయిలో రాణించలేకపోయాడు. కెరీర్‌లో వేసిన అనేక తప్పటడుగులు..రిటైర్మెంట్ల ప్రకటనలు.. వివాదాలు ఇలా అనేక మజిలీల తర్వాత ఇప్పుడు ఆయన చూపు పొలిటికల్ కెరీర్ వైపు పడింది. ప్రస్తుతం ఐపీఎల్ అయిన తర్వాత

## పలు అంశాలపై ఇద్దరూ చర్చ

## పార్టీలో చేరుతారంటూ ఊహాగానాలు

ఆయన గేమ్ నుంచి పూర్తిగా రిటైర్మెంట్ తీసుకుని రాజకీయాల వైపు చూడాలని అనుకుంటున్నరు. ఈ విషయాన్ని ఆయనే చెబుతున్నారు. గుంటూరులో పుట్టిన అంబటి రాయుడు రాజకీయాల్లోకి రావాలని చాన్నాళ్ల నుంచి ఆలోచిస్తున్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఇదే ఉత్తమ మార్గం అనుకుంటున్నానని కొందరిని కలిసిన తర్వాత తుది నిర్ణయం చెబుతానంటున్నారు. ఏ పార్టీలో చేరాలన్నది కూడా అప్పుడే తెలుస్తుంది' అని రాయుడు చెప్పాడు. హైదరాబాద్‌లో క్రికెటర్ కెరీర్ స్టార్ట్ చేసినప్పటికీ తెలంగాణలో కాకుండా ఏపీలోనే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఏపీలో బలమైన కాపు వర్గానికి చెందిన రాయుడు తన సొంత జిల్లా అయిన గుంటూరు నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. అయితే ఏ పార్టీ అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. బీఆర్ఎస్ నుంచి అంబటిరాయుడు ఆఫర్ వెళ్లినట్లుగా చెబుతు న్నారు. బీఆర్ఎస్ ఏపీ ప్రెసిడెంట్ తోట చంద్రశేఖర్.. బీఆర్ఎస్‌లో చేరి గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేయాలని ఆహ్వానించినట్లుగా చెబుతున్నారు. అయితే అంబటి ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. ఇప్పుడు సీఎం జగన్ ను కలిసినందున వైసీపీలో చేరుతారని భావిస్తున్నారు. వచ్చే ఐపీఎల్‌లో ఆడుతారో లేదో అన్నదానిపై స్పష్టత లేదు. ఇప్పటికే అంబటి రాయుడు వయుసు 37 ఏళ్లు. ఆయన ఇంకా ఎక్కువ కాలం క్రికెట్ కెరీర్ సాగించడం సాధ్యం కాదు. ఈ ఏడాది ఆయన ఐపీఎల్ ఇన్నింగ్స్ గొప్పగా సాగడం లేదు. వచ్చే సారి టీంలో ఉంచుతారో లేదో కూడాతెలియదు.

# గుంటూరు, ఎన్టీఆర్ జిల్లావాసులకు నెరవేరనున్న సొంతింటి కల..

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనను వెంటనే పూర్తి చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాల న్నారు.21 లేఅవుట్లలో పేదలకు ఇళ్లపట్టాలు.. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన సుమారు 50వేల మంది పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. 1402.58 ఎకరాల్లో 50,004 మందికి పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మొత్తం 21 లే అవుట్లలో పేదలకు ఇళ్లపట్టాలు. గుంటూరు జిల్లాకు చెందిన లబ్ధిదారులకు 10 లే అవుట్లలో, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన లబ్ధిదారులకు 11 లే అవుట్లలో ఇళ్ల పట్టాలు. ఈ



స్థలాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. జంగిల్ క్లియరెన్స్, ల్యాండ్ లెవలింగ్ పనులు ముగిశాయని వెల్లడించిన అధికారులు.దాదాపు 180 కిలోమీటర్ల మేర అంతర్గత గ్రావెల్ రోడ్లు వేసే పనులుకూడా చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టుకు అదనపు భవనం నిర్మాణం కూడా పూర్తవుతోందని వెల్లడించిన అధికారులు. 76,300 చదరపు అడుగులు విస్తీర్ణంతో ఈ భవనం అందుబాటులోకి వస్తోందని, 14 కోర్టు హాళ్లకు అవసరమైన సదుపాయాల కల్పన కూడా జరుగుతోందని వెల్లడించిన అధికారులు. సీఐటీఐఐఎస్ కార్యక్రమం కింద చేపడుతున్న పనులనూ వివరించిన అధికారులు. దాదాపు 12 అర్బన్ ప్రాంతాల్లో ఈ పనులు చేపడుతున్నామని వెల్లడించారు.టిడ్కో ఇళ్లపైనా సీఎం జగన్ సమీక్ష.. టిడ్కో ఇళ్లలో ఫేజ్ -1 కు సంబంధించి 1,50,000 ఇళ్లలో ఇప్పటికే 1.39 లక్షలు పూర్తి.30 ప్రాంతాల్లో 51,564 ఇళ్లు అప్పగించామని వెల్లడించిన అధికారులు. జూన్ నాటికి మొత్తం ఇళ్లను లబ్ధిదారులకు అప్పగిస్తామని తెలిపిన అధికారులు.

# జిల్లాలో పంట నష్టం వివరాల సేకరణ

## క్షేత్రస్థాయిలో అధికారుల పర్యటన

## పవన్ పర్యటనతో రైతుల్లో భరోసా

కాకినాడ,మే11: జిల్లాలో పంట నష్టం వివరాల సేకరణ చేపట్టారు. ఇటీవలి అకాల వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో అధికారుల పర్యటన సాగుతోంది. జిల్లాలో ఈ రబీ సీజన్‌లో 1.63 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. నాలుగు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు పంటలను ముంచెత్తాయి. అప్పటికే 76 వేల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. 9,200 ఎకరాల్లో వరి పంట నీట మునిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1.72 లక్షల ఎకరాల్లో రబీ సాగవ్వగా వర్షాల సమయానికి 77,422 ఎకరాల్లో కోతలు పూర్తి అయ్యాయి. తొమ్మిది మండలాల్లో 104 గ్రామాల్లో 2,300 ఎకరాల్లో పంట నీట మునిగినట్లు అంచనా వేశారు. తూర్పు గోదావరి జిల్లాలో 1.37 లక్షల ఎకరాల్లో సాగవ్వగా వర్షాల సమయానికి సుమారు 95 వేల ఎకరాల్లో కోతలు పూర్తి చేశారు.18 మండలాల పరిధిలో 62 గ్రామాల్లో 2840 ఎకరాల్లో కోయకుండా ఉన్న వరి నీట మునిగినట్లు అంచనా వేశారు. కాకినాడ జిల్లాలో సుమారు ఆరు వేల ఎకరాల్లో పనలపై ఉన్న పంటకు నష్టం వాటిల్లింది. సుమారు ఏడు వేల ఎకరాల్లో 21 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రాశులు తడిసి మొలకలు వచ్చాయి. కోనసీమ జిల్లాలో 563 ఎకరాల్లో పనులపై పంటకు, రాశులుగా ఉన్న 26 వేల మెట్రిక్ టన్నుల ధాన్యానికి నష్టం జరిగింది. తూర్పుగోదావరి జిల్లాలో 625 ఎకరాల్లో పనలపై ఉండగా రాశులుగా ఉన్న 9,167 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ఇదిలావుంటే వర్షాల కారణంగా పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ డిమాండ్ చేశారు. తూర్పుగోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో బుధవారం ఆయన పర్యటించారు. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరిలోని ఆవ ప్రాంతంలో, కోనసీమ జిల్లా కొత్తపేట మండలంలోని అవిడి గ్రామంలో పర్యటించి వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.

# అన్నంపెట్టే రైతన్న కంట తరచూ కన్నీరు




రాజమండ్రి,మే11 : అన్నంపెట్టే రైతు తరచూ కన్నీరు పెడుతున్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. రాజమండ్రి పర్యటనలో భాగంగా ఆయన గురువారం జనసేన నూతన కార్యాలయంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేనాని మాట్లాడుతూ.. తెలంగాణ విభజన జరిగినప్పటి నుంచి ఉభయ గోదావరి జిల్లాలు పచ్చగా ఉంటాయన్నారని తెలిపారు. అయితే క్షేత్రస్థాయి పర్యటనలో సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవటం, వ్యవసాయశాఖ మంత్రి పర్యటించకపోవటం, ముఖ్యమంత్రి స్పందించకపోవటం వల్ల రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. రుణమాఫీ వద్దని... పావలా వడ్డీకి ఎకరానికి 25 వేలు రుణం ఇస్తే సరిపోతుందని రైతులు

## క్షేత్రస్థాయి పర్యటనలు చేయని సిఎం,మంత్రులు

## రైతులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోం

## ప్రభుత్వానికి జనసేనాని ఘాటు హెచ్చరిక

చెబుతున్నారని తెలిపారు. గోనె సంచులు ఇవ్వకపోవటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రతీ రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రతీ గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. జనసేనకు ఆవేదన చెప్పిన రైతులను వేదిస్తే వైసీపీ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి ఉంటుందన్నారు. రాజమండ్రి నడిబొడ్డు నుంచి హెచ్చరిస్తున్నా... రైతులపై లాఠీచార్జీలు చేసినా, బైండోవర్ కేసులు పెట్టినా వైసీపీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. రైతులపై కేసులు పెడితే ఊరుకునేది లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రుణమాఫీ వద్దని... పావలా వడ్డీకి ఎకరానికి 25 వేలు రుణం ఇస్తే సరిపోతుందని రైతులు చెబుతున్నారని తెలిపారు. గోనె సంచులు ఇవ్వకపోవటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రతీ రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రతీ గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. వర్షాల కారణంగా పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాల పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. బుధవారం అంతా వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. కళ్లాల్లో నిలువ ఉన్న, మొలకెత్తిన, తడిసిన ధాన్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పలువురు రైతులతో ముఖాముఖి మాట్లాడారు. పంట నష్ట వివరాలను తెలుసుకున్నారు. అధికారులు తమ గోడు వినిపించుకోవడంలేదని, రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే భారీగా కోతలు విధిస్తున్నారని పలువురు రైతులు ఆయన వద్ద వాపోయారు. ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకూ నష్టపోయాని తెలిపారు. ఈ సందర్భంగా పవన్



మాట్లాడుతూ రైతులకు జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రైతులపట్ల పాలకులు, అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగు మారిన, మొలకెత్తిన ప్రతి గింజనూ మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వేమగిరి నుంచి కొత్తపేట వరకూ పవన్‌కు ఆయన అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. మధ్యమధ్యలో రైతులు తీసుకొచ్చిన మొలకెత్తిన వరి కంకులను పరిశీలించారు. పవన్ కల్యాణ్ వస్తున్నారని చెప్పి హడావుడిగా కొన్న ప్రాంతాల్లో ధాన్యాన్ని రైతులు కనుగోలు చేశారు.

# సంపాదకీయం

శుక్రవారం 12-05-2023

## ధరల మోత... స్వయంకృతపరాధమేనా

సంవత్సర కాలంలో దేశంలో నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయి. గోధుమల ధర ఈ కాలంలో సుమారు 22 శాతం పెరిగింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం భారత ఆహార సంస్థ గోడౌన్ల నుంచి 2.5 మిలియన్ టన్నుల గోధుమలను బహిరంగ మార్కెట్‌లో అమ్మాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం అనంతర వారంలోనే వాటి ధర 10 శాతం మేరకు తగ్గింది. ఇది సాధారణ మార్కెట్ సూత్రం. సరఫరా పెరిగితే డిమాండ్ తగ్గడం ఈ ధర తగ్గుదల వెనుకన పనిచేస్తోంది. గత సంవత్సర కాలంగా ఇతరత్రా నిత్యావసరాల ధరలు అన్నీ పెరిగిపోతోంటే ప్రభుత్వం చేష్టలుడిగి ఎందుకు ఉండిపోయింది? 2022 ఆగస్టు నాటికే అంతకు ముందరి సంవత్సర కాలంతో పోలిస్తే గోధుమల ధర 14 శాతం మేరన పెరిగి ఉంది. అయినా ప్రస్తుతం చేస్తున్నట్లుగా బహిరంగ మార్కెట్‌లోకి ధాన్యాన్ని విడుదల చేయలేదు. ఫలితంగా ధరల పెరుగుదల అలాగే కొనసాగింది. దీనికి కారణం, అప్పట్లో ప్రభుత్వం గోధుమలు, బియ్యం వంటి ధాన్యాలను విదేశాలకు రికార్డు స్థాయిలో ఎగుమతి చేస్తోంది.రష్యా? ఉక్రెయిన్ యుద్ధ క్రమంలో అంతర్జాతీయంగా ఏర్పడ్డ ధాన్యం కొరతలు, ముఖ్యంగా గోధుమల కొరత, విదేశీ మారక ద్రవ్య సముపార్జనకు బాగా కలిసి వచ్చింది. కానీ, ఇదే భారత ఆహార సంస్థ వద్ద గోధుమల కొరతకు దారి తీసింది. ఫలితమే అప్పుడు మార్కెట్‌లో ధర పెరిగినా గోధుమ గింజల సరఫరాను పెంచి, ధరలను తగ్గించలేని స్థితి. నేడు నడుస్తున్నది ఎన్నికల సంవత్సరం. ప్రజలను పెరిగే ధరల పాలు చేసి, వారిలో అసంతృప్తి పెరిగి అది తన ఎన్నికల పరాజయానికి దారి తీయకూడదన్నదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం. గత సంవత్సరం జరిగిన భారీ ఎగుమతుల నేపథ్యంలో అది నిల్వల కొరతకు దారి తీసిన తర్వాత... ప్రభుత్వం గోధుమల ఎగుమతులను నిషేధించింది. ఈ నిర్ణయాన్ని మార్పు చేయించేందుకు, అమెరికా నుంచి ఒత్తిడులు కూడా వచ్చాయి. చైనా మాత్రమే దేశీయ కొరతల నేపథ్యంలో, ఎగుమతులను నిషేధించాలన్న మన నిర్ణయాన్ని సమర్థించింది. 2022 సంవత్సర కాలంలో మన దేశం బియ్యాన్ని కూడా రికార్డు స్థాయిలో ఎగుమతి చేసింది. వాస్తవానికి నాడు దేశంలో బియ్యం నిల్వలు తగినంత స్థాయిలోనే ఉన్నప్పటికీ ఈ బియ్యం ఎగుమతుల నిర్ణయం దేశీయంగా బియ్యం ధరల పెరుగుదలకు కారణమయ్యింది. గత సంవత్సర కాలం పైబడి నిత్యావసరాల ధరలు తీవ్ర స్థాయిలో పెరిగిన స్థితి మనకు తెలిసిందే. దీనికి కొంత మేరకు విదేశాల నుంచి మనం దిగుమతి చేసుకొనే వంటనూనెలు, చమురు వంటి వాటి ధరలు అంతర్జాతీయంగానే పెరగడం కారణం కావచ్చును. అయితే, ఇది పాక్షిక సత్యం మాత్రమే. దేశీయంగా వివిధ సరుకుల ధరలను ప్రధానంగా నిర్ణయించే మార్కెట్ శక్తులయిన 'డిమాండ్ ? సరఫరా'ల యాజమాన్యంలో జరుగుతోన్న లోపాలు ధరల పెరుగుదలకు ముఖ్య కారణం. దీనికి, యూపీఏ హయాం నుంచి కూడా అనేక ఉదాహరణలు ఉన్నాయి. నాడు యూపీఏ పాలనా కాలంలో దేశంలో ధరలు పెరుగుతోన్న తరుణంలోనే... భారత ఆహార సంస్థ గోడౌన్లలోని ధాన్యాన్ని ఎలుకలు తినేయడం, లేదా అవి ముక్కిపోవడం జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు ఈ విషయానికి సంబంధించి నాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అయితే, ఆ ప్రభుత్వం 'ఉచిత భోజనం లేదు' అంటూ గోడౌన్ల లోని ధాన్యాన్ని మార్కెట్‌లోకి విడుదల చేసేందుకు తిరస్కరించింది. మరో పక్కన అదే ధాన్యాన్ని విదేశాలకు... అక్కడ జంతువుల దాణాగా వాడకానికి ఎగుమతి చేసింది. దేశీయ ప్రజలను పెరుగుతోన్న ధరల నుంచి ఆదుకునేందుకు ప్రయత్నం చేయడం లేదా వారి క్షుద్బాధకు పరిష్కారం చూపడం ప్రభుత్వానికి లక్ష్యాలుగా లేవు. దాని ప్రధాన లక్ష్యం విదేశీ మారక ద్రవ్య సముపార్జన మాత్రమే!యూపీఏ అయినా, ఎన్డీయే అయినా అమలు జరుగుతోన్న విధానాలు ఒకటే. కాకుంటే యూపీఏలో సంస్కరణల పేరిట ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించడంలో కొంత వెనుకా ముందు, లేదా మొహమాటాలు ఉన్నాయి. అలాగే, యూపీఏ ప్రభుత్వం కాస్తలో కాస్త నయంగా కొన్ని ప్రజానుకూల సంక్షేమ పథకాలను తెచ్చింది. దానిలో భాగమే జాతీయ ఉపాధి హామీ పథకం, ఆహార భద్రతా చట్టాల వంటివి. ప్రస్తుతం ఎటువంటి మొహమాటం లేకుండా... కార్పొరేట్, ధనవంతులు, వ్యాపార వర్గాల అనుకూల విధానాలను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోంది. దీనంతటి ఫలితమే నేడు దేశంలో మొత్తంగా నిత్యావసరాల ధరల పెరుగుదల! ప్రభుత్వం ధరల నియంత్రణకు చిత్తశుద్ధితో పూనుకొని తగిన విధానాలను అనుసరిస్తే ఇంత స్థాయిలో పెరిగి ఉండేవే కాదు. ప్రస్తుతం జరిగిన విధంగా మార్కెట్‌లోకి గోధుమల నిల్వలను విడుదల చేసి ప్రైవేట్ వ్యాపారులు తమ ఇష్టానుసారం ధర పెంచగల అవకాశాన్ని కట్టడి చేయగలగడం ఒక ఉదాహరణ. మరింత ప్రాధాన్యత గల మరో ఉదాహరణ కేరళ వంటి రాష్ట్రాలది. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు విడుదలైన సందర్భాలలో కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలలో ఇది అతి తక్కువ స్థాయిలో ఉంటూ రావడం గమనార్హం. దీనికి కారణం ఆ రాష్ట్రాలలో ప్రజా పంపిణీ వ్యవస్థలు అమలు జరుగుతోన్న తీరు. ఈ రాష్ట్రాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా, దరిదాపు కుటుంబాలకు అవసరమైన అన్ని నిత్యావసరాలు పంపిణీ అవుతున్నాయి. ఫలితంగా బహిరంగ మార్కెట్‌లోని వ్యాపారులకు, ప్రజా పంపిణీ వ్యవస్థతో పోటీ ఏర్పడి, వ్యాపారులు తమ ఇష్టానుసారం సరుకులను నిల్వ చేస్తూ, వాటి కొరతలను సృష్టిస్తూ, తద్వారా ధరలను పెంచుకుంటూ పోయే పరిస్థితి లేకుండా పోయింది. అత్యంత సాధారణంగా కనపడే ఈ ఇంగితాన్ని ఆచరణలో అమలులో పెట్టి అటు రైతాంగానికీ, ఇటు వినియోగదారుడికీ ప్రయోజనాన్ని చేకూర్చే విధానాల అమలు సాధ్యమేనని ఈ ఉదాహరణలు రుజువు చేస్తున్నాయి. లాభాపేక్ష లేకుండా ప్రభుత్వమే నిల్వ పెట్టిన సరుకులను మార్కెట్‌లోకి తరచుగా విడుదల చేస్తూ పోతే ధరల పెరుగుదల బెడద నుంచి ప్రజలను శాశ్వతంగా కాపాడడం సాధ్యమే. ఎన్నికల సంవత్సరంలో మాత్రమే ధరల తగ్గింపును సవాలుగా తీసుకుంటూ, మిగతా నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజానీకాన్ని... వ్యాపారస్తులకూ, దొంగ నిల్వలకూ, కొరతలకూ బలిచేస్తూ పోవడం అత్యంత అసహజమైనది. అది కనీసం డిమాండ్ సరఫరాల తాలూకూ మార్కెట్ సూత్రం పరిధిలో కూడా ఇమడదు. నిజానికి మన దేశంలో ప్రజలందరికీ కావాల్సిన దరిదాపు అన్ని నిత్యావసరాలు (పాలకుల నిర్లక్ష్యంతో ఉత్పత్తి పెరుగుదల లేని వంటనూనె గింజల వంటి కొద్దిపాటివి మినహా) మనమే పండించుకుంటున్నాం. ఇటువంటి స్థితిలో, అంటే సరఫరా తగిన స్థాయిలో ఉన్న స్థితిలో కూడా నిత్యావసరాల ధరలు పెరగకూడదు.

# 8 నుంచి 16కు వందే భారత్ బోగీలు



తిరుపతి, మే 11, సికింద్రాబాద్ - తిరుపతి మధ్య రాకపోకలు సాగించే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు విషయంలో రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. ఆ రైలుకు ప్రస్తుతం ఉన్న కోచ్‌లను రెట్టింపు చేయాలని నిర్ణయించారు. సికింద్రాబాద్ - తిరుపతి వందేభారత్ రైలుకు అత్యధిక డిమాండ్ ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఎనిమిది కోచ్‌లతో ఈ సెమీ-హైస్పీడ్ రైలు నడుస్తుంది. ఈ కోచ్ ల సంఖ్యను 16కు పెంచనున్నారు. అయితే, వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో కోచ్‌ల సంఖ్య పెంచాలని అభ్యర్థనలు కూడా వచ్చాయి. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకొని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో చర్చించారు. మొత్తానికి కోచ్ ల సంఖ్య పెంచుతామని అంగీకరించడంతో కిషన్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ ట్వీట్ కూడా చేశారు. ప్రస్తుతం 8 కోచ్ లతో నడుస్తున్న సికింద్రాబాద్ - తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ లో 120 నుంచి 130 శాతం మేర ఆక్యుపెన్సీ రేషియో ఉంటోంది. చాలా మంది ప్రయాణికులకు రిజర్వేషన్లు కూడా దొరకట్లేదు. ఈ రైలులో వెళ్లాలనుకున్నా కుదరడం లేదు. తాజాగా రైల్వే బోర్డు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో కోచ్‌లను రెట్టింపు చేసేందుకు అంగీకరించింది.ఏప్రిల్ 9 నుంచి అందుబాటులోకి వచ్చిన సికింద్రాబాద్ - తిరుపతి వందే భారత్ రైలు వారంలో 6 రోజులు నడుస్తుంది. ఈ రైలును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 8న ప్రారంభించారు. తెలంగాణ, ఏపీకి చెందిన ప్రయాణికులు తిరుపతి పుణ్యక్షేత్రానికి అత్యంత వేగంగా చేరుకునేందుకు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి వచ్చింది. ఈ రైలు మంగళవారం తప్ప ప్రతి రోజూ రాకపోకలు సాగిస్తుంది. సికింద్రాబాద్ నుంచి తిరుపతికి ప్రయాణ సమయం 8.30 గంటలు అని రైల్వే అధికారులు తెలిపారు.

సికింద్రాబాద్‌లో 11.30 గంటలకు ప్రారంభమై తిరుపతి 21.00 గంటలకు చేరుతుంది. ఆ మరుసటి రోజు నుంచి తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు వచ్చే రైలులో ప్రయాణికులను అనుమతిస్తారు. సికింద్రాబాద్ - తిరుపతి రైలు నెంబరు 20701. సికింద్రాబాద్‌లో ఉదయం 6 గంటలకు రైలు ప్రారంభం అవుతుంది. తిరుపతికి మధ్యాహ్నం 14.30 గంటలకు చేరుతుంది. తిరుపతి - సికింద్రాబాద్ రైలు నెంబరు 20702.

సికింద్రాబాద్ - తిరుపతి మధ్య స్టాపులు ఇవే

నల్గొండ 07.19, గుంటూరు 09.45, ఒంగోలు 11.09, నెల్లూరు 12.29

తిరుపతిలో మధ్యాహ్నం 15.15కు రైలు ప్రారంభం అవుతుంది. సికింద్రాబాద్‌కు రాత్రి 23.45 గంటలకు చేరుతుంది.

మధ్యలో స్టాపులు ఇవీ

నెల్లూరు 17.20, ఒంగోలు 18.30, గుంటూరు 19.45, నల్గొండ 22.10

వందేభారత్ రైలును పూర్తిగా ఇండియాలోనే తయారీ చేస్తున్నారు. దీన్ని సెమీ హై స్పీడ్ ట్రైన్‌గా పిలుస్తున్నారు. వందేభారత్‌కు ప్రత్యేక ఇంజిన్ ఉండదు. ఇందులో ఆటోమేటిక్ డోర్లు, ఏసీ చైర్ కార్ వంటివి ఉంటాయి. తక్కువ విద్యుత్తును వినియోగించుకునేలా వీటిని అభివృద్ధి చేస్తున్నారు. ఈ రైళ్లను స్టీల్‌తో కాకుండా తక్కువ బరువు ఉండే అల్యూమినియంతో రూపొందిస్తున్నారు. వందే భారత్ ట్రైల్ రన్స్ సక్సెస్ అవుతుండటంతో.. త్వరలో వాటిని దేశవ్యాప్తంగా ప్రవేశపెడుతారు. ఇవి ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించనున్నాయి. దేశంలో 400 వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టనున్నట్లు గత కేంద్ర బడ్జెట్ లో నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

# ముద్రగడ సెకండ్ ఇన్నింగ్స్

కాకినాడ, మే 11, కాపు రిజర్వేషన్ల ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు నిర్ణయం తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. త్వరలోనే తన రాజకీయ నిర్ణయం ప్రకటిస్తానని ముద్రగడ పద్మనాభం తాజాగా ఓ లేఖ విడుదల చేశారు. కాపు సామాజికవర్గ ప్రజలకు ఉద్దేశించి రాసిన లేఖలో తుని రైల్వే కేసు కొట్టివేసినందున సత్యం జయించిందని సంతోషం వ్యక్తం చేశారు. తన జాతి రిజర్వేషన్ జోకర్ కార్డులా మారినందుకు బాధపడుతున్నానని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. 2016 వ సంవత్సరం ఫిబ్రవరి 2 వ తేదీన తనను తీహార్ జైలుకు తీసుకెళ్లేందుకు హెలికాప్టర్ రెడీగా పెట్టారని.. బెయిల్ తెచ్చుకోండి, లేదా అండర్ గ్రౌండ్ కి వెళ్ళమని సలహాలు ఇచ్చారన్నారు. అదే చేసి ఉంటే కులంతో పాటు ఉద్యమం కూడా చులకనయ్యే ప్రమాదం ఉండేదన్నారు. అప్పటి డిజిపికి కూడా ఉత్తరం ద్వారా స సమస్త కేసులు నామిద పెట్టుకోండి అని లేఖలో ప్రస్తావించానన్నారు.



ఎన్నో ఉద్యమాలు చేసి నా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు పాడుచేయమని ఎప్పుడూ సలహాలు ఇవ్వలేదని ముద్రగడ స్పష్టం చేశారు. కాపు సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని ముద్రగడ పద్మనాభం డిమాండ్ చేస్తున్నారు. ముద్రగడ పద్మనాభంను వైఎస్ఆర్‌సీపీలోకి ఆహ్వానించినట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే ముద్రగడ పద్మనాభం మాత్రం ఇప్పటివరకు ఏ నిర్ణయం తీసుకోలేదు. ఆ లేఖలో మాత్రం తన రాజకీయ భవిష్యత్తును త్వరలోనే ప్రకటించనున్నట్టుగా ముద్రగడ పద్మనాభం ప్రకటించడం ఏపీ రాజకీయాల్లో ప్రాధాన్యత కల్గించింది. ఆయనతో బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావు కూడా చర్చలు జరిపారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కాపు రిజర్వేషన్ల కోసం ముద్రగడ పద్మనాభం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. 2016లో తునిలో రైలు దగ్ధమైంది. ఈ కేసును విజయవాడ రైల్వే కోర్టు కొట్టివేశారు. ఈ కారణంగానే లేఖ రాశారు. ఏపీ రాష్ట్రంలో వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.

# పాపం... థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ

గుంటూరు, మే 11, వైసీపీలో విశ్వాసంగా పని చేసిన వారిని పార్టీకి దూరం చేయడం జగన్ నైజంగా కనిపిస్తోంది. థర్టీ యియర్స్ యిండస్ట్రీ నటుడు పృధ్వీరాజ్ నుంచి తాజాగా మాజీ మంత్రి బాలినేనికి పార్టీలో ఎదురౌతున్న పరిస్థితి వరకూ ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి. అంతేనా దశాబ్దాల పాటు కాపాడుకున్న నిజాయితీని తాకట్టు పెట్టి మరీ జగన్ కోసం పని చేసిన ఎల్వీ సుబ్రహ్మణ్యం వంటి సీనియర్ ఐఏఎస్ అధికారులకు ఆయన యిచ్చిన మర్యాదను కూడా ఉదాహరణగా చూపవచ్చు. ముందుగా థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వి గురించి చెప్పుకుంటే.. 2019 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరిన ఆయన, కొద్ది కాలం పాటు ఆ పార్టీలో ఓ వెలుగు వెలిగారు. అ ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం, తన స్థాయిని మించి కష్ట పడ్డారు. కష్టపడటం అంటే జగన్మోహన్ రెడ్డిని వేనోళ్ళ పొగుడుతూ, ఆయన ప్రత్యర్థులను యిష్టారీతిగా తిడుతూ ఉండటమే. ఆయన అదే పని చేస్తూ అప్పట్లో ఊరూరా తిరిగారు. పార్టీ ప్రచారంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టార్గెట్ గా విమర్శలు గుప్పించారు. అదే ప్రచారమనుకున్నారు. నోరున్నది ఎందుకు అంటే రాజకీయ ప్రత్యర్థులను విమర్శించడానికే అన్నట్లు విరుచుకు పడ్డారు. ఆయన ప్రచారం పని చేసిందో, రాష్ట్ర ప్రజల దురదృష్టమో కానీ, ఆ ఎన్నికలో వైసీపీ విజయం సాధించింది. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. సహజంగానే, పార్టీ కోసం అంతగా కష్టపడిన పృధ్విని జగనన్న తనను అందలం ఎక్కిస్తారని ఆశపడ్డారు. అయితే ఆయన ఏమి ఆశ పడ్డారో, ఏమి ఆశించారో ఏమో కానీ, జగన్ రెడ్డి ఆయనకు మరీ మొండి చేయి చూపించకుండా, ఎస్వీబీసీ ఛైర్మన్ పదవి యిచ్చి చేతులు దులిపేసుకున్నారు. అయితే.. కోతికి కొబ్బరికాయ దొరికించే చాలన్నట్లుగా పృధ్వీ మరింతగా రెచ్చిపోయారు. ప్రతి పక్ష పార్టీల నాయకులను ఎంత గా తిడితే, అంతగా జగన్ దృష్టిలో పడొచ్చని భావించారు. మరో మెట్టు ఎక్కచ్చని అనుకున్నారో ఏమో కానీ, ఎస్వీబీసీ ఛైర్మన్ పదవిని అడ్డు పెట్టుకుని ప్రతిపక్షాలపై విమర్శలతో విరుచుకు పడ్డారు. చివరకు అమరావతి రైతుల ఆందోళలోనూ వేలు పెట్టారు. సినిమా కూతలు కూశారు. అమరావతి రైతుల ఉద్యమంపై థర్టీ యియర్స్ పృథ్వీ చేసిన దర్టీ వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైయ్యాయి.అయినా అయన ఎక్కడా వెనక్కి తగ్గలేదు.ప్రతిపక్షాలపై ఓ రేంజ్ లో విరుచుకుపడ్డారు. అయితే, పృధ్వీ ఎస్వీబీసే వైభోగం మూడు నాళ్ళ ముచ్చటగా ముగిసి పోయింది. ఒక మహిళకు ఉద్యోగితో అసభ్యంగా మాట్లాడిన వాయిస్ రికార్డులు బయటకు రావటంతో ఎస్వీబీసీ ఛైర్మన్ బాధ్యతల నుండి తప్పించారు. ఇక అంతే, అక్కడి నుంచి థర్టీ ఇయర్స్ ఫృధ్వీ కి కష్టాలు మొదలయ్యాయి. ఎస్వీబీసీ నుంచి గెంటేసిన తర్వాత, వైసీపీలో ఆయన్ని పట్టించుకున్నవారు లేరు. మరో వంక నడమంత్రపు సిరి శాశ్వతం నుకుని రెచ్చి పోయి వెనకా ముందు చూసుకోకుండా, చిందులేసిన పాపానికి ఆయన్ని ఇండస్ట్రీ కూడా వదిలేసింది. కానీ దాదాపుగా ఫృధ్వీ ఎదుర్కొన్న లాంటి విమర్శలే ఎదుర్కొన్న అంబటి రాంబాబు మంత్రిగా పదోన్నతి పొంది కొనసాగుతున్నారు. కాగా కొంచెం ఆలస్యంగానే అయినా, థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీకి తత్త్వం బోధపడినట్లుంది. అప్పట్లోనే తనపై సొంత పార్టీ వాళ్లే కుట్రపన్నారని సంచలన వ్యాఖ్యలు చేశాడు, పక్క చూపులు చూశారు.పవన్ కళ్యాణ్ పంచన చేరేందుకు ప్రయత్నించారు. 2024 ఎన్నికలలో జనసేన 40 స్థానాలలో విజయం సాధిస్తుందని జోస్యం కూడా చెప్పారు. కానీ అదేమి ఆయనకు జనసేనలోకి ఎంట్రీ పాస్ గా ఉపయోగపడిన దాఖలాలు కనిపించడం లేదు. గతంలో ఇదే థర్టీ యిండస్ట్రీస్ పృధ్వీ అందరి కంటే ఎక్కువగా పవన్ కళ్యాణ్ పైనే వ్యక్తిగత విమర్శలు గుప్పించారని గుర్తు చేస్తూ జనసైనికులు ఆయనపై విమర్శలు గుప్పించారు. రాజకీయాలలో విమర్శలూ, ఆ తరువాత పొగడ్తలూ చేయడం నాయకులకు సాధారణమేననీ, గతంలో అంటే తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు రోజా చేసిందీ అదే కదా అంటున్న వారు లేకపోలేదు. అయితే, థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ ఫృధ్వీ మాత్రం కొంచం చాలా అతి చేశారనీ, అందుకే ఆయనను దగ్గరకు రానీయడానికి జనసేనే కాదు, యిండస్ట్రీ కూడా యిష్టపడటం లేదనీ అంటున్నారు. ప్రస్తుతానికి అయితే పృధ్వీ పరిస్థితి ఎవరికీ పట్టని వాడు ఎక్కెక్కి ఏడుస్తున్నట్లుగానే ఉందని పరిశీలకులు అంటున్నారు.

# టాప్ 50 వర్శిటీల్లో చదివితేనే జగన్ మార్క్..లింక్

విజయవాడ, మే 11,జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి ఏపీ ప్రభుత్వం మరో మెలిక విధించింది. టాప్ 50 ర్యాంకుల్లో ఉన్న వర్శిటీల్లో చదివితేనే ప్రభుత్వ సాయం అందిస్తామని తాజాగా ప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉత్తర్వులు వెలువరించగా తాజాగా అవి వెలుగులోకి వచ్చాయి. ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు మూడున్నరేళ్ల పాటు విదేశీ విద్యా దీవెన పథకాన్ని నిలిపివేశారు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో కొద్ది నెలల క్రితమే పునరుద్దరించినా రకరకాల ఆంక్షలు విధించడం చాలా మంది పథకానికి దూరం అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వ ఆంక్షలతో విదేశీ విద్యా దీవెన పథకానికి పేద కుటుంబాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు దూరం అయ్యారు. పథకానికి అర్హులయ్యే వారిని తగ్గించేలా కొత్త మార్గదర్శకాలు జారీ చేశారు. లబ్దిదారుల సంఖ్య మరింత తగ్గిపోయేలా మార్గదర్శకాల్లో సవరణలు చేశారు. విదేశాల్లో ఉన్నత విద్య పథకాన్ని అమలు చేస్తున్నట్లు చూపిస్తూనే,పేదలకు పూర్తి స్థాయిలో అందకుండా నిబంధనల్లో మార్పులు తీసుకొచ్చింది. తాజా ఉత్తర్వులతో విదేశీ విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షే అవుతుంది.గత ఏడాది పథకాన్ని పున: ప్రారంభించినపుడు క్యూఎస్ ర్యాకింగ్‌లో టాప్ 200లో ఉన్న విశ్వ విద్యాలయాల్లో సీట్లు పొందిన వారికి సాయాన్ని అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పథకానికి అర్హులైన వారికి గరిష్ట మొత్తంలో ఫీజులు చె?ల్లిస్తామని వెల్లడించింది. తాజా ఉత్తర్వుల్లో సబ్జెక్టుల వారీగా టాప్ 50 ర్యాంకుల్లో ఉన్న వాటికే సాయం ఇస్తామని ఉత్తర్వుల్లో సవరణ చేసింది. సబ్జెక్టుల వారీగా యూనివర్శిటీలను విభజించారు. ఒక్కో సబ్జెక్టుకు పథకానికి అర్హత పొందిన 50 నుంచి 70 విశ్వవిద్యాలయాలను ప్రకటించారు.విద్యార్థులు ఏ సబ్జెక్టులో పీజీ చదవాలనుకుంటున్నారో దానికి ప్రభుత్వం సూచించిన టాప్ 50లో వర్శిటీల్లో మాత్రమే సీటు సంపాదించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్గదర్శకాలను గోప్యంగా ఉంచారు. ప్రభుత్వం నిర్దేశించిన 21 సబ్జెక్టుల్లో టాప్ 50 ర్యాంకుల్లో నిలిచిన విశ్వవిద్యాలయాల్లో సీటు సంపాదించిన వారికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం తరపున సాయాన్ని అందిస్తామని తెలిపింది.టాప్ 50 ర్యాంకుల్లో నిలిచిని విశ్వవిద్యాలయాల్లో సీటు సంపాదించిన ఎస్సీ,

ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 100% ఫీజు లేదా రూ. 1.25 కోట్లు చెల్లిస్తారు. వీటిలో ఏది తక్కువ అయితే అది వర్తిస్తుంది. ఇతర సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు 100% ఫీజు లేదా రూ.కోటి వరకు సాయం అందిస్తారు. కొద్ది రోజుల క్రితం జగనన్న విదేశీ విద్యా? దీవెన పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం అర్హుల జాబితాను మాత్రం విడుదల చేయలేదు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి దఫా అర్హుల్లో సామాజిక వర్గాల వారీగా ఏఏ వర్గాలకు విదేశీ విద్య పథకంలో అర్హత సాధించారనే విషయాలను అధికారికంగా వెల్లడించలేదు. 213మంది విద్యార్థులు ఈ పథకానికి ఎంపికయ్యారు. వారికి తొలివిడతో 19.95కోట్ల రుపాయల నిధులను ప్రభుత్వం అంద చేసింది. క్యూఎస్ 200 ర్యాంకింగ్ ఉన్న వర్శిటీల్లో ప్రవేశాలు దక్కడమే గగనమని భావిస్తున్న నేపథ్యంలో టాప్ 50 వర్శిటీలకే పథకాన్ని వర్తింప చేయాలనే ఆలోచనపై అసంతృప్తి వ్యక్తమవుతోంది.

# మంగళగిరిలో ఆర్కేకు చెక్...

గుంటూరు, మే 11, వచ్చే ఎన్నికల్లో నారా లోకేష్ పోటీ చేయనున్న నియోజకవర్గంపై వైసీపీ ఎక్కువ దృష్టి పెట్టింది. తాజాగా దొంతిరెడ్డి వేమారెడ్డిని మంగళగిరి వైసీపీ అధ్యక్షుడిగా నియమించారు. వేమారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ ఏర్పాటు నాటి నుండి నేటి వరకు అధినేత కు నమ్మిన వ్యక్తిగా వేమారెడ్డి నడుచుకుంటున్నారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కాకముందు ఆయన తాడేపల్లి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా పని చేశారు. అయితే మంగళగిరి నియోజకవర్గ శాసన సభ్యుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డితో సరిపడకపోవడంతో కొన్నాళ్లుగా సైలెంట్ గా ఉంటున్నారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి వ్యతిరేకంగా ఉండటంతో ఆయనకు పార్టీలో ప్రాధాన్యం తగ్గిపోయింది. అయితే ఇప్పుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి పార్టీకి దూరంగా ఉంటున్నారు. దీంతో వేమారెడ్డిని వైసీపీ హైకమాండ్ ప్రోత్సహిస్తోంది. అందులో భాగంగానే వేమారెడ్డికి నగర పాలక సంస్ద పరిధిలో పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలను అప్పగించారు. దొండి రెడ్డి వేమారెడ్డి పార్టి కోసం అహర్నిశలు పని చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆర్దికంగా కూడ పార్టీ కోసం ఖర్చు పెట్టుకున్నారన్న సానుభూతి ఉంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు తరువాత ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జగన్ తో నడిచారుజగన్ పాదయాత్ర ఉమ్మడి గుంటూరు జిల్లాలో జరిగిన సందర్బంలో వేమారెడ్డి ఏర్పాట్లు చేశారు. చివరకు పార్టీ అధికారంలోకి రావటంతో ఆయనకు ఎమ్మెల్సీ స్దానం దక్కుతుందని ప్రచారం జరిగింది. అయితే ఎమ్మెల్యే ఆర్కే తనకు పోటీ అవుతారనే అభిప్రాయంతో బీసీ వర్గానికి చెందిన మాజీ మంత్రి మురుగుడు హనుమంతరావుకు ఎమ్మెల్సీ పదవి వచ్చేలా చేశారని అంటున్నారు. దొంతిరెడ్డి వేమారెడ్డిని యాక్టివ్ చేస్తూ జగన్ తీసుకున్న నిర్ణయంతో సొంత పార్టీలోనే వివిధ రకాలుగా ప్రచారాలు జరుగుతున్నాయి. మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కు చెక్ పడినట్లేనని చెప్పుకుంటున్నారు. ఆర్కే విముక్త మంగళగిరి లక్ష్యంగా పని చేస్తున్న స్వపక్ష విపక్ష, శక్తులకు వేమారెడ్డి రాక తో ఉత్సాహం వచ్చిందంటూ కామెంట్స్ చేస్తున్నారు. శాసన సభ్యుడుగా ఉన్న ఆర్కే పై పెరిగిన వ్యతిరేకతతో అప్రమత్తమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ అధిష్టానం ఈ ని ర్ణయం తీసుకుందంటూ సొంత పార్టిలోనే ప్రచారం జరుగుతుంది.మంగళగిరి నియోజకవర్గ వైకాపా రాజకీయ స్దితిగతులపై ఎంపి ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి, పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణల పరిశీలించారని అంటున్నారు. మరో వైపున మంగళగిరి నియోజకవర్గంలో తెలుగు దేశం నియోజకవర్గ ఇంచార్జ్ గా నారా లోకేష్ రేసులో ఉన్నారు. ఆయనకు చెక్ పెట్టేందుకు కొత్త సమీకరణాలు ప్రయత్నిస్తున్నారు.

# రాజకీయ సన్యాసం ఎప్పుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి


ఎమ్మిగనూరు మండల టిడిపి అధ్యక్షులు పార్లపల్లి మల్లికార్జున ఎమ్మిగనూరు మండల కమిటీ సభ్యులతో పత్రికా సమావేశం నిర్వహించి ప్రసంగిస్తూ ..... జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో మరియు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు బి వి జయనాగేశ్వర రెడ్డి స్థానిక వైసిపి శాసన సభ్యులు చెన్నకేశవ రెడ్డి గారిపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని పత్రికా ముఖంగా పేర్కొన్నారని గుర్తు చేశారు.కడిమెట్ల పంచాయితీలో గల శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం భూములను గాలొల్ల బీడు అని, ఆంజనేయ స్వామి భూములను డొల్ల మాన్యం అంటారని గుర్తు చేశారు. ఇందులో సర్వే నెంబర్ 70లో సుమారు 19 ఎకరాల భూమి, 430, 431, 432 సర్వే నెంబర్ లలో భూమి ఎవరి పేరున ఉందొ మీకు తెలియదా అని ప్రశ్నించారు. 707, 714, 443 సర్వే నెంబర్ లలో గల ఫారెస్టు భూమి పేదలకు పట్టాలు పంచితే అక్కడ 6మంది నీ అనుచరులకు కొట్టాలు వేసి ఆ భూమిలోకి ప్రజలెవ్వరూ పోకుండా గుత్తే దారులను కాపలా పెట్టినది ఎవరు ? అని సూటిగా ప్రశ్నించారు. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ భూములను తీసుకొని వాటి ద్వారా వచ్చే ఆదాయంతో ఆలయాన్ని అభివృద్ధి

### ఎమ్మిగనూరు మండల టిడిపి అధ్యక్షులు

చేసాము అని అంటున్నారే. ఆలయం ఎక్కడ అభివృద్ధి చెందినది ? అని ప్రశ్నించారు. శ్రీ చెన్నకేశవ స్వామి?? ఆలయానికి గోపురం కూడా లేదు, ఆలయ ధ్వజ స్థంభం గొల్ల దానయ్య అనే వ్యక్తి స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన విషయం గ్రామ ప్రజలందరికి తెలుసు. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి చుట్టూ ప్రహరి గోడ గ్రామంలో గల గొర్రెల పెంపకం దారులు మొక్కుబడి ఉన్నందువలన నిర్మిచారు. శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవాలన్నీ గ్రామంలో ప్రతి ఇంటికి 2100 రూపాయల చెందాను వసూలు చేసుకొని ఏర్పాటు చేసిన విషయం మరిచారా ?ఇచ్చిన మాట ప్రకారం తమపై చెప్పిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా అన్న మాటకు కట్టుబడి వెంటనే ఎర్రకోట కుటుంబం రాజకీయ సన్యాసం తీసుకోవాలని పత్రికా ముఖంగా డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డికి పూర్వవైభవం..?

ఒంగోలు, మే 11, వైసీపీలో ఎంపీ విజయ సాయిరెడ్డి మళ్లీ కీలక బాధ్యతలు అప్పగించారు. గత కొద్ది నెలలుగా తాడేపల్లితో పెరిగిన దూరంతో ఢిల్లీకి మాత్రమే పరిమితమైన సాయిరెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించడంతో పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.వైసీపీలో అంతర్గత సమస్యల పరిష్కారం, నాయకుల్ని కట్టడి చేయడం, గ్రూపుల గొడవల్ని దారికి తీసుకురావడంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టారని ఈ నేపథ్యంలోనే సాయిరెడ్డికి మళ్లీ బాధ్యతలు అప్పగించారు. ఎంపీ విజయసాయి రెడ్డికి పార్టీలో మళ్లీ మునుపటి గుర్తింపు వచ్చేస్తుందని ఆయన వర్గం ప్రచారం చేస్తోంది.గత ఏడాది కాలంలో పార్టీలో ఒక్క బాధ్యత నుంచి సాయిరెడ్డిని తప్పిస్తూ వచ్చారు. మొదట ఉత్తరాంధ్ర ఇంఛార్జి బాధ్యతల నుంచి సాయిరెడ్డిని తప్పించారు. సాయిరెడ్డి స్థానంలో వైవీ సుబ్బారెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఉత్తరాంధ్ర బాధ్యతలు తప్పించిన సమయంలో పార్టీ అనుబంధ విభాగాలు సాయిరెడ్డి ఆధ్వర్యంలోనే నడిచేవి.విశాఖ నుంచి వచ్చేసిన తర్వాత కొద్ది రోజుల పాటు తాడేపల్లిలోనే సాయిరెడ్డి మకాం వేశారు. వైసీపీ అనుబంధ విభాగాలతో వరుసగా సమీక్షలు, సమావేశాలు నిర్వహించారు. పార్టీని బలోపేతం చేయడంపై వరుసగా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆ సమయంలో అనూహ్యంగా పార్టీ అనుబంధ విభాగాలకు కూడా వేరే బాధ్యుల్ని నియమించారు. దీంతో సాయిరెడ్డి ఢిల్లీకి పరిమితం



కావాల్సి వచ్చింది. పార్టీలో అనుబంధ విభాగాలకు వేర్వేరుగా బాధ్యుల్ని నియమించడంతో తాడేపల్లిలో సాయిరెడ్డికి పని లేకుండా పోయింది.పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందే సాయిరెడ్డి తాడేపల్లి రావడం తగ్గిపోయింది. గత కొద్ది నెలలుగా సొంత పార్టీ వారి నుంచే సోషల్ మీడియాలో ట్రోలింగ్స్ జరుగుతున్నా కూడా సాయిరెడ్డి పెద్దగా స్పందించలేదు. పార్టీ వ్యవహారాల్లో సజ్జల రామకృష్ణారెడ్డి కీలకం అయ్యారు. పార్టీ నాయకులతో సమావేశాలన్నీ సజ్జల కేంద్రంగానే జరుగుతున్నాయి.

ఇటీవలి కాలంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో సాయిరెడ్డి అవసరాన్ని పార్టీ పెద్దలు గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది.కీలకమైన విషయాల్లో కటువుగా వ్యవహరించడం, పార్టీ నాయకుల్ని అదుపులో ఉంచే విషయంలో చకచకా నిర్ణయాలు తీసుకోవడానికి సాయిరెడ్డిని మళ్లీ తెరపైకి తీసుకువస్తున్నట్లు చెబుతున్నారు. ప్రకాశం జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాస రెడ్డి వ్యవహారంలో పార్టీ నేతలు సరిగా వ్యవహరించలేకపోయారని ప్రచారం ఉంది. ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేసే విషయంలో నేతలు ఊగిసలాటకు గురయ్యారని ఖచ్చితమైన ధోరణి ప్రదర్శించ లేకపోయారని చెబుతున్నారు.ఎన్నికలు మరో ఏడాదిలో జరగనున్న నేపథ్యంలో అందరిని సమన్వయంతో నడిపించడానికే సాయిరెడ్డిని మళ్లీ పిలిపిస్తున్నట్లు చెబుతున్నారు. గత వారం ముఖ్యమంత్రి సాయిరెడ్డితో భేటీ అయ్యారని, కొద్దిరోజుల్లోనే పార్టీ వ్యవహారాలపై సాయిరెడ్డి ఎంట్రీపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్తలందరిని సమన్వయం చేసే బాధ్యతలు ముఖ్యమంత్రి సాయిరెడ్డికి అప్పగించినట్లు తెలుస్తోంది. గతంలో ఉత్తరాంధ్ర వరకే సాయిరెడ్డి పరిమితం కాగా ఇప్పుడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నాయకుల్ని సమన్వయ పరిచే బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.

## ఆటో, బైకు ఢీ..పలువురికి గాయాలు

అనకాపల్లి అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం నక్కపల్లి వద్ద రోడ్డు ప్రమాదం తృటిలో తప్పింది. అడ్డురోడ్డు నుండి తుని వైపు వెళ్తున్న ఆటో ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఆ ఆటో ఎదురుగా ఉన్న బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురిలో ఇద్దరికి స్వల్ప గాయలు అయ్యాయి. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. వారిని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆటో లో ప్రయాణిస్తున్న 10 మందిలో ముగ్గురి పరిస్థితి విషమంవుంది. ఏడుగురికి గాయాలు అయ్యాయి. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ఎస్సై శిరిష టోల్ ప్లాజా వద్ద గుర్తు తెలియని వాహనం పై ఆరా తీసారు.

## చలివేంద్రాన్ని సద్వినియోపరుచుకోవాలి

కాకినాడ వేసవి నుండి ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బాటసారులు సద్వినియోపరుచుకోవాలని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేట రాయుడుపాలెంలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన చలివేంద్రాన్ని డాక్టర్ అడ్డాల గురువారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండే ఎండలో దాహంతో ఉన్న బాటసారులకు చల్లని మజ్జిగ లేదా మంచినీరు అందించడం ఎంతో ఉపయుక్తమని అన్నారు. ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు వెంబడి రాకపోకలు సాగించే బాటసారు లకు చలివేంద్రం ఎంతో ఊరట నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శిరీష, డాక్టర్ కుమార్ యాదవ్, ఎస్. శ్రీ నగేష్, రాజా, అడబాల సత్యనారాయణ, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఏపి మంత్రి ఉషశ్రీ చరణ్

తిరుమల తిరుమల శ్రీవారిని ఏపి మంత్రి ఉషాశ్రీ చరణ్ దర్శించుకున్నారు.. గురువారం ఉదయం ఉషాశ్రీ చరణ్ స్వామి వారి విఐపి విరామ సమయంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. దర్శనంతరం మంత్రి ఉషాశ్రీ చరణ్ కి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, మళ్ళీ ఏపి సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఉండాలని స్వామి వారిని ప్రార్ధించినట్లు ఆమె తెలిపారు.. 2024లో ఖచ్చితంగా తాను ఎన్నికల బరిలో దిగుతూన్నట్లు ప్రకటించారు.. రాబోవు ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ఉషాశ్రీ చరణ్ జోస్యం చెప్పారు..

## శ్రీవారి సేవలో వకీల్ సాబ్ ఫేం అనన్య

తిరుమల తిరుమల శ్రీవారిని హీరోయిన్ అనన్య దర్శించుకున్నారు.. ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో అనన్య స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. గురువారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిజరూప దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.. తిరుమలకు రావడం చాలా సంతోషాన్ని కలిగిందని, మే నెలలో సర్ప్రైజ్ సినిమా రిజీజ్ కాబోతుందని, ప్రస్తుతం ఐదు సినిమాలో నటిస్తున్నట్లు అనన్య తెలిపారు..

## హైదరాబాద్ చేరుకున్న ఐశ్వర్య భౌతిక కాయం

**కన్నీరుమున్నీరయిన తల్లిదండ్రులు**

హైదరాబాద్,మే11:గత శనివారం అమెరికాలో జరిగిన దుండగుడి కాల్పుల్లో మృతి చెందిన తాటికొండ ఐశ్వర్య మృతి పార్థివదేహం గురువారం ఉదయం హైదరాబాద్ కు చేరుకుంది. మృతదేహాన్ని రాత్రి తొమ్మిది గంటల వరకు సరూర్‌నగర్ లోని జడ్జీ నివాసం వద్ద ఉంచుతారు. అనంతరం అంత్యక్రియలు చేయనున్నారు. అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని ఒక మాల్‌లో దుండగుడు జరిపిన కాల్పుల్లో 9 మంది మృతి చెందగా, ఏడుగురు గాయపడ్డారు. మృతి చెందిన వారిలో హైదరాబాద్ సరూర్‌నగర్‌కు చెందిన తాటికొండ ఐశ్వర్య (27) ఉన్నట్లు గుర్తించారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో అడిషనల్ జిల్లా జడ్జిగా పని చేస్తున్న తాటికొండ నర్సిరెడ్డి కుమార్తె ఐశ్వర్య.. కొన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడే ఉన్నత విద్యను అభ్యసించింది. చదువు పూర్తి చేసిన ఆమె ఉద్యోగం రావడంతో అక్కడే ఉంటోంది. శనివారం మధ్యాహ్నం 3.30 గంటల (అమెరికా కాలమానం) సమయంలో డాలస్‌కు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అలెన్ ప్రీమియర్ మాల్‌లో షాపింగ్‌కు వెళ్లింది. ఆ సమయంలో నల్లరంగు కారులో వచ్చిన దుండగుడు.. బయటి నుంచే కాల్పులు జరిపాడు.

# బండారు వర్సెస్ చింతకాయల

విశాఖపట్టణం, మే 11,ఉమ్మడి విశాఖజిల్లా తెలుగుదేశంపార్టీలో బండారు, చింతకాయల ఫ్యామిలీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వారసత్వ రాజకీయ పునాదులపై బలమైన నాయకులుగా ఎదిగారు మాజీ మంత్రులు సత్యనారాయణ మూర్తి, అయ్యన్నపాత్రుడు. ఉత్తరాంధ్రలో కీలకమైన వెలమ సామాజిక వర్గానికి ప్రతినిధులుగా ఆవిర్భావం నుంచి టీడీపీనే నమ్ముకున్న ఈ ఇద్దరు నేతలు సమాన గౌరవం ఆశిస్తుంటారు. అయ్యన్న పొలిట్ బ్యూరో సభ్యుడు కాగా? సత్యనారాయణ మూర్తికి కీలకమైన కాకినాడ, కోనసీమ జిల్లాల సమన్వయ బాధ్యతలు అప్పగించింది పార్టీ. దశాబ్దాల తరబడి ఒకే పార్టీలోఉన్నా.. ఇద్దరూ ఉత్తర దక్షిణ ధృవాలు. ఎవరి నియోజకవర్గ రాజకీయాలు వాళ్ళు చేసుకుంటున్నా.. వ్యక్తిగత ప్రయోజనాలను సాధించుకునే దగ్గర మాత్రం తీవ్రమైన పోటీ ఏర్పడుతుంది. అయితే..ఉమ్మడిజిల్లాపై గట్టిపట్టు ఉన్న అయ్యన్నపాత్రుడి ఆధిపత్యం పార్టీలో కనిపిస్తుంది. రాజకీయ కుటుంబాలతో ఉన్న విస్తృతమైన బంధుత్వాలు బండారుకు అడ్వాంటేజ్ పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచే క్రమంలో అయ్యన్న దూకుడు మంచి ఫలితాలను ఇచ్చిందన్న అభిప్రాయం స్థానికంగా ఉంది. అదే సమయంలో మాజీ మంత్రి గంటాశ్రీనివాసరరావు, బండారు సత్యనారాయణమూర్తి ఒక గ్రూప్ అయ్యారు. పార్టీలోనూ?.అధికారంలో వున్నప్పుడూ తనతో సమానమైన అయ్యన్నకు ఎక్కువ అవకాశాలు లభిస్తుండటంపై బండారు తీవ్ర అసంతృప్తితో ఉండేవారట. దీంతో అంతర్గతంగా ఇద్దరు నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత రాజకీయ వైరం నడుస్తుంటుంది. ఐతే, గతంతో పోలిస్తే ఇప్పుడు బండారు బలం, బంధుత్వం పెరిగింది. కారణం..శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయకుడికి బండారు స్వయానా మామ. టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడికి వియ్యంకుడు. ఇవన్నీ పార్టీలో సత్యనారాయణమూర్తికి కలిసివచ్చే అంశాలు. ఇక్కడే అసలు సిసలు పొలిటికల్ డ్రామాకు తెరలేచింది.వచ్చే ఎన్నికలు లక్ష్యంగా వారసుల రాజకీయ ఆరంగేట్రం కోసం అయ్యన్న, బండారు పావులు కదపడం మొదలుపెట్టారు. నర్సీప ట్నం నుంచి తిరిగి పోటీ చేయాలనుకుంటున్న అయ్యన్నపాత్రుడు?. అనకాపల్లి ఎంపీ సీటు తన కుమారుడు విజయ్‌కి ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారు. ఇందు కోసం ఆయన హైకమాండ్ తో అమితుమీ తేల్చుకోవడానికి సిద్ధం అవుతున్నట్టు తెలిసింది. ఒకవేళ సామాజిక కోణంలో ఎంపీ సీటును కాపులకు కేటాయిస్తే మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయ్‌ని బరిలో దించాలనేది అయ్యన్న ప్లాన్. ఇక్కడే మడత పేచీ మొదలైంది. పెందుర్తిలో తాను, మాడుగులలో తన కుమారుడు అప్పలనాయుడు పోటీ చేయాలని అనుకుంటున్నారట సత్యనారాయణమూర్తి. సీనియర్స్ కుటుంబాలకు రెండు టిక్కెట్లు ఇస్తే తనకూ కావాలని అంటున్నారట ఆయన. స్థానికంగా తనకున్న బలగం, బంధుత్వాన్ని కూడా పరిగణనలోకి తీసుకోమంటున్నారట. దీంతో మాజీమంత్రుల మధ్య విభేదాలు ఇప్పుడు పతాక స్థాయికి చేరినట్టు చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో టీడీపీ ప్రయోగాలు చేసే అవకాశం ఏ మాత్రం లేదని, సిట్టింగ్ ఎమ్మెల్యేలు, సీనియర్లకే సీటు గ్యారెంటీ లేనప్పుడు ఒకే కుటుంబానికి రెండేసి ఎలా సాధ్యమన్న చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ఈ విషయాలు అటు అయ్యన్నకు, ఇటు బండారుకు తెలియనివి కాదని, ఒకరి ఎత్తుగడలను మరొకరు ప్రభావితం చేసుకునే ప్రయత్నంలో భాగంగానే ఇలాంటి ప్రతిపాదనలు చేసుకుంటున్నారన్నది పార్టీ ఇంటర్నల్ టాక్. బండారు, గంటా వంటి నేతలు ఒక గ్రూప్ గా ఏర్పడి రాజకీయాలు నడుపుతున్నందున అయ్యన్న తన డిమాండ్లను ఎలా సాధించుకుంటారు? దానికి సత్యనారాయణమూర్తి రియాక్షన్ ఎలా ఉంటుందన్నది ఆసక్తికరమైన అంశంగా మారింది.

# మరో వివాదంలో రాపాక...

రాజమండ్రి, మే 11, (న్యూస్ పల్స్) ప్రజాప్రతినిధులు ప్రజాధనంతో రోడ్లు వేయిస్తారు. మౌలిక సదుపాయాలు కల్పించుకుంటారు. జనసేన తరపున రాజోలు నుంచి గెలిచిన రాపాక కూడా అదే చేశారు. కానీ ఆ రోడ్డు తన ఇంట్లో వేయించుకున్నారు. జనసేన పార్టీ నుంచి ఎన్నికైన రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు వరుస వివాదాల్లో నిలుస్తున్నారు.. ఇటీవలే తాను దొంగ ఓట్లు ద్వారా ఎన్నికయ్యానని చింతలపూడి అనే గ్రామంలో ఓ వేదికపై మాట్లాడి ఏకంగా ఎన్నికల కమిషన్ ద్వారా విచారణకు ఆదేశాలంది చిక్కుల్లో పడ్డ రాపాక ఇప్పుడు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా విచారణకు ఆదేశించారు.రాజోలు నియోజకవర్గ పరిధిలోనే మలికిపురం మండలం కత్తిమండ గ్రామంలో ఎమ్మెల్యే రాపాక నూతన గృహాన్ని నిర్మించుకున్నారు. అయితే ఇంటి ప్రహరీ గేట్ నుంచి ఇంటి వరకు రూ.12 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మించారు. ఇవి ఎంపీ ల్యాడ్స్ నుంచి మంజూరైన నిధులు. కాగా దీనిపై కేశవదాసుపాలెంకు చెందిన వెంకటపతిరాజు అనే వ్యక్తి కేంద్ర మంత్రిత్వశాఖకు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు సదరు మంత్రిత్వ శాఖ నుంచి విచారణ చేయాలని ఆదేశాలందాయి. జిల్లా పంచాయతీరాజ్ ఎస్ఈ చంటిబాబు కూడా ధృవీకరించారు. ఈ రోడ్డు నిర్మాణంపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలందాయని తెలిపారు.ఇంటి ప్రహరీ లోపల భాగంలో సీసీ రోడ్డు నిర్మించున్నారన్న అభియోగాలపై ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ వివరణ ఇచ్చారు. ఎమ్మెల్యేగా ఉన్న తన ఇంటికి కలవడానికి అనేక మంది ప్రజలు వస్తూ ఉంటారని, వారు ఇబ్బందులు పడకూడదనే ఆ స్థలాన్ని పంచాయతీకు రాసిచ్చి ఆపై తీర్మాణం చేశాకే రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా కొంత మేర ఆ రోడ్డును ఆనుకుని కొన్ని ఇళ్లు ఉన్నాయని



అందుకే రోడ్డు నిర్మించినట్లు చెబుతున్నారు. జనసేన పార్టీ తరపున డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం నుంచి 2019లో పోటీచేసి గెలుపొందిన రాపాక వరప్రసాదరావు ఏడాది కాలవ్యవధిలోనే అధికార వైసీపీ అనుకూలంగా ఉంటూ వ్యవహరిస్తున్నారు. నేరుగా వైసీపీ అధికారిక కార్యాక్రమాల్లో పార్టీ కండువా కప్పుకుని మరీ తిరుగుతున్నారు. అయితే ఈక్రమంలోనే ఇటీవలే మలికిపురం మండలం చింతలపూడి గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఓ వీడియో వైరల్ అయ్యింది. తాను దొంగ ఓట్లతో నెగ్గానని ఆయనే స్వయంగా చెప్పిన మాటలు అందులో ఉన్నాయి. అయితే అది ఇప్పటి మాట కాదని, గతంలో తాను ఎమ్మెల్యేగా పోటీచేసినప్పటి మాట అని సర్ది చెప్పుకోవాల్సి వచ్చింది. అయితే దీనిపై ఓ వ్యక్తి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేయడంతో విచారణకు ఆదేశించింది. దీనిపై సంబందిత ఆదేశాలు జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లాకు అందినట్లు కలెక్టరేట్ వెల్లడించింది..

# పల్నాడులో వీడిన జంటహత్య చిక్కుముడి

పల్నాడు,మే11:రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన జంట హత్యలు నరసరావుపేటలో కలకలం రేపాయి. యాచకులను లక్ష్యంగా చేసుకొని ఓ సైకో దారుణ హత్యలకు పాల్పడ్డాడు. సిసి టివి ఫుటేజ్ ఆధారంగా పోలీసులు కేసును ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో రైల్వే స్టేషన్ రోడ్డులో పద్మ పూజిత కన్‌స్టలెన్సీ షాప్ వద్ద వరంగల్‌కు చెందిన సంపత్ రెడ్డి (45) బుధవారం తెల్లవారు జామున దారుణ హత్యకు గురయ్యాడు. సమాచారం అందుకున్న వన్ టౌన్ సీఐ అశోక్ కుమార్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహంపై గాయాలు ఉండటాన్ని గమనించారు. సమీపంలో సీసీ ఫుటేజ్ పరిశీలించగా మంగళవారం అర్ధరాత్రి నిద్రిస్తున్న సంపత్ రెడ్డిపై బండరాయితో మోది హత్యచేసినట్లు గుర్తించారు. అది జరిగిన ప్రదేశానికి కూతవేటు దూరంలో ఉన్న కాసు బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ వెనుక భాగంలో మరో హత్య జరిగినట్లు సమాచారం అందింది. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు. అక్కడ క్రైమ్ సీన్‌ను పరిశీలించగా నిద్రిస్తున్న వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తి హత్ చేసినట్టు గుర్తించారు. రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా

**బండరాయితో మోది హత్య చేసినట్లు గుర్తింపు**

**పాతనేరస్థుడి పనిగా గుర్తించిన పోలీసులు**

**అరెస్ట్ చేసి విచారించగా మరోమహిళ హత్య వెలుగులోకి**

వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న సంపత్ రెడ్డి కుటుంబ సభ్యులు వైద్యశాలకు చేరుకున్నారు. ఇంట్లో అలిగి నాలుగు రోజుల క్రితం నరసరావుపేటకు వచ్చినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేశారు. పట్టణంలో జంట హత్యల ఘటనలను సీరియస్‌గా తీసుకున్న పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంక రెడ్డి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. అనుమానితుల్లో ఒకడైన పాత నేరస్తుడు తన్నీరు అంకమ్మరావు అలియాస్ ముళ్లపందిని అదుపులోకి తీసుకున్నారు. తమదైన శైలిలో పోలీసులు. విచారించటంతో కేసు చిక్కుముడి వీడింది. రెండు హత్యలు తానే చేసినట్లు నేరాన్ని అంకమ్మరావు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఇద్దరిని హత్య చేసి వారి వద్ద నుంచి నగదు దోచుకొని వెళ్లినట్లు పోలీసులు తెలుపుతున్నారు. ఈ విచారణలో భాగంగానే మరో హత్య వెలుగులోకి వచ్చింది. ఈ నెల 5వ తేదీన మార్కెట్ సెంటర్ సమీపంలోని సాంబశివ ఫర్నీచర్స్ వద్ద గుర్తు తెలియని మహిళ హత్యకు గురయ్యారు. నిద్రిస్తున్న సమయంలో బండరాయితో మోది ఆమెను హత్య చేశారు. ఆమెను కూడా హత్య చేసింది తానేనని తన్నీరు అంకమ్మరావు ఒప్పుకోవడంతో పోలీసులు విస్తుపోయారు. నిందితుడిపై ఇప్పటికే సుమారు 20 కేసులు ఉన్నాయి. అందులో 4 మర్డర్ కేసులు కాగా మిగతావి దొంగతనాలు కేసులుగా పోలీసులు వెల్లడి.. పల్నాడు జిల్లాతోపాటు వివిధ పోలీసు స్టేషన్లలో చోరీ, దోపిడీ కేసులు ఉన్నాయి. గత ఏడాది 5వ నెలలో గీతామందిర్ రోడ్డులో ఒంటరిగా నిద్రిస్తున్న మహిళను హత్య చేసి ఆమె వద్ద నుంచి రూ.2.70 లక్షలు దోచుకుపోయాడు. ఆ కేసులో గత సంవత్సరం జులైలో జైలుకువెళ్లి ఈ ఏడాది మార్చిలో తిరిగి వచ్చాడు. సరైన ఆధారాలు లేవని అంకమరావుని కోర్టు విడుదల చేసింది. బయటకు వచ్చిన తర్వాత వరుస హత్యలకు పాల్పడ్డాడు. సైకో చేస్తున్న హత్యలు జిల్లలో కలకలం రేపాయి.

## ఆలయ నిర్మాణంలో రాజకీయం వద్దు

అవనిగడ్డ కృష్ణాజిల్లానాగాయలంకలో కృష్ణానదీ తీరాన పునర్నిర్మిస్తున్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణ విషయాల్లో రాజకీ య జోక్యం సరైన పద్ధతి కాదని గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి స్వామిజీ అన్నారు ఆయన శ్రీరామపాద క్షేత్రంలో నిర్మాణంలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించారు. దేవాలయ నిర్మాణానికి సాధ్యమైనంత సహకారం అందించాలే కానీ ఆటంకాలు ఎవరూ సృష్టించికూడదని స్పష్టం చేశారు. స్థానిక తహసీల్దార్ కూడా ఇబ్బంది పెడుతున్నట్లు తన దృష్టిలోకి వచ్చిందన్నారు. ఈ సమస్య రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ప్రకటించారు.

## పేదలపై అదనపు కరెంట్ చార్జీలు మోపడం దారుణం

**బద్వేలు మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు**

**గుర్రంపాటి వెంగళరెడ్డి**

బద్వేలు కరెంట్ చార్జీలతో రాష్టంలో వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి దాదాపు నాలుగు సంవత్సరాలుగా ట్రూఆప్ చార్జీలనీ,మరియు ఎఫ్ పీ పీ లనీ కొత్త కొత్త పేర్లతో ప్రజల కస్టాన్ని దోచుకొని వారి నడ్డి విరుస్తున్నరని బద్వేలు మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి విమర్శించారు రోజుకో పేరుతో ఇలా విద్యుత్ ఛార్జీలు పెన్చుకుంటూ రాష్ట్రములో కొత్త పరిశ్రమలు పెట్టే వారు అసలు ముందుకు వస్తారా అని ప్రశ్నించారు. రాజన్న రాజ్యం అంటే రోజుకో చార్జీలతో ప్రజలను దోచుకోవడమేనా అని విమర్శించారు. రైతులకి ఉచిత కరెంటు ఇచ్చి వారికి బారాన్ని తగ్గించిన ప్రభుత్వం తెలుగు తెలుగుదేశం పార్టీనే అన్నారు.మీకు, మీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి కాబెట్టే ఇలా ప్రజలను దోచుకుంటున్నారన్నారు. మీ ప్రభుత్వానికి ప్రజల పట్ల చిత్త శుద్ధి వుంటే పెంచిన కర్రెంట్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ ఆయన చేశారుప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారు వైకాపా ప్రభుత్వం గుర్తించక పోవడం శోచనీయం. వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి కాబట్టే ప్రజలను అనేక విధాలుగా దోపిడీ చేస్తుందని వెంగల్ రెడ్డి ఆరోపించారు.

## గంగమ్మకు సారె సమర్పించిన కమిషనర్ హరిత కుటుంబసభ్యులు

**గంగ జాతరకు పోటెత్తిన భక్తులు**

**- ఎమ్మెల్యే భూమన**

తిరుపతి రుపతి గ్రామ దేవత తాతయ్యగుంట గంగమ్మ జాతర రెండవ రోజు గురువారం గంగమ్మకు సంప్రదాయబద్ధంగా సారెను తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత, అనీల్ కుమార్ దంపతులు సమర్పించారు. సారె సమర్పణ కార్యక్రమంలో కమిషనర్ స్వగృహం నుండి హరిత, అనిల్ కుమార్ దంపతులు, వారి కుటుంబసభ్యులతో బాటు తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి దంపతులు, నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది ఆద్యాంతం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. తిరుపతి లీలామహల్ సర్కిల్ వద్ద కమిషనర్ ఇంటి నుంచి భారీ ఊరేగింపుగా మేళా తాళాలు, మంగళ వాయిద్యాలు, విచిత్ర వేషధారణలు నడుమ సారేను గంగమ్మకు సమర్పించిన మున్సిపల్ కమిషనర్ హరిత దంపతులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గంగమ్మ జాతరలో ప్రతి ఒక్కరూ అత్యంత భక్తశ్రద్ధలతో పాల్గొంటున్నారని, తిరుపతి వాసైన నగరపాలక సంస్థ కమిషనర్ హరిత భక్తిశ్రద్ధలతో, నిబద్ధతతో అమ్మవారికి సారెను సమర్పించి మొక్కులు తీర్చుకోవడం అందరికి ఆదర్శనియమన్నారు. తిరుపతి గంగమ్మ జాతర, అమ్మవారికి బ్రహ్మోత్సవాలు తరహాలో జరుగుతున్నాయని ఆయన ఆనందం వ్యక్తం చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ కుటుంబ సమేతంగా సంప్రదాయంగా గంగమ్మ జాతరలో సారె సమర్పించడం తమ అదృష్టమని, ఎన్నో ఏళ్లుగా వస్తున్న ఆచార సంప్రదాయం కొనసాగిస్తున్నామన్నారు. తిరుపతి నగరంలో పుట్టినప్పటి నుండి ప్రతి సంవత్సరం గంగమ్మకు వేషాలు వేస్తూ, జాతర జరుపుకుంట్టున్నామని, ఈ సంవత్సరం తిరుపతి జాతరలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ గా పాల్గొనడం అమ్మవారి కృపేనన్నారు. తిరుపతి నగర ప్రజలు అందరూ సంతోషంగా గంగమ్మ జాతరలో పాల్గొంటున్నారని కమిషనర్ హరిత తెలిపారు.

## మొబైల్ ఫోన్లు రికవరీ

ఏలూరు ఏలూరు జిల్లా తో పాటు ఇతర జిల్లాల్లో అపహరణకు 113 సెల్ ఫోన్ లను సిసిఎస్ పోలీసులు రికవర్ చేసారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి బాధితులకు సెల్ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఏడు విడతలలో కోటి 69 లక్షల 38,184 రూపాయలు విలువచేసే 821 సెల్ ఫోన్ లు రికవరీ చేసామని తెలిపారు.. ఎక్కువగా రద్దీగా ఉన్న ప్రాంతాల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ ల వద్ద సెల్ఫోన్లు అపహరణకు గురవుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు..

## 5 వ వార్డు లో గడపగడపకు మన ప్రభుత్వం జయప్రదం చేయండి

**మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్.**



నంద్యాల మా ప్రతినిధి మే 11 విభారె న్యూస్ :- 5వ వార్డు సచివాలయము పరిధి లో గురువారం నుండి ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నారు , గురువారం ఉదయం మునిసిపల్ అసిస్టంట్ కమీషనర్ వెంకట దాస్ 5 వ వార్డు సచివాలయంను తనిఖీ చేసి. ఆ సచివాలయం యొక్క సెక్రటరీలు మరియు వాలంటీర్లతో ఆ సచివాలయం పరిధిలో ఉన్నటువంటి సమస్యలను, అడిగి తెలుసుకొని వారిని సమీక్షించి, వారికి తగిన సలహాలు సూచనలు తెలియజేశారు , వార్డు లో జరుగు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా వారిని ఆదేశించారు. .

## పారిశుధ్య మెరుగుకు చర్యలు


**రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్**



నంద్యాల మా ప్రతినిధి మే 11 విభారె న్యూస్ :-. నంద్యాల పట్టణంలో పారిశుధ్య మెరుగుపరచుటకు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి తెలిపారు. గురువారం . ఉదయం మునిసిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి , మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ. శివ ప్రసాద్ రెడ్డి , శానిటరీ మేస్త్రీలు , శానిటరీ సెక్రటరిలు మల్దర్ పేట, పార్క్ రోడ్, నడిగడ్డ-2, జగజ్జనని నగర్, నందు నీటి సమస్యలు, శానిటేషన్, డ్రైనేజి క్లీనింగ్ పనులను పరిశీలించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. .

## ఆన్ లైన్ దరఖాస్తు గడువు పెంచాలి..

**ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం**



నంద్యాల మా ప్రతినిధి మే 11 విభారె న్యూస్ :-జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డు కోసం ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలని గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఐడపిఆర్ ఇంచార్జ్ డిడి మల్లికార్జున కు వినతిపత్రం సమర్పించారు. గడువు పొడిగింపు పై జిల్లా అక్రిడిటేషన్ చైర్మన్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, ఈనెల 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి వెసులుబాటు కల్పించేలా కృషి చేస్తామని జిల్లా పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ మల్లికార్జున ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందానికి తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ డి. మౌలాలి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మాదాల శ్రీనివాసులు, పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు శివ, జగన్ మోహన్, జిల్లా నాయకులు నాగవర్ధన్ రెడ్డి , పట్టణ సహాయ కార్యదర్శులు మల్లికార్జున ఇక్బాల్ తదితరులు ఉన్నారు.

## నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు.

ఎమ్మిగనూరు మే 11 విభారె న్యూస్. చి " మోహన్ కుమార్, రాధికలు దంపతులుగా ఒకటైన ఈ శుభ సందర్భంలో ఆర్యవైశ్య సంఘం తరఫున వివాహ శుభాకాంక్షలు. ఆర్యవైశ్య సంఘం వారు నూతన వధూవరులకు, ఆశీర్వాద పంచరత్న పత్రాల పటములను, అందజేసి వారిరువురిని ఆశీర్వదించడం జరిగినది. ఈ శుభ సందర్భంలో శ్రీమతి వరదా లీలావతి, వరదా చంద్రశేఖర్ (ఎల్ఐసి ఏజెంట్ ) వీరు ఆర్యవైశ్య సంఘానికి 5116 /-లు, వీరి వియ్యంకులు తాడిపత్రి పట్టణ వస్తవ్యులు శ్రీమతి సుంకు రమాదేవి, సుంకు వెంకట రామ పుల్లయ్య గుప్తా,10116/- లును విరాళం ఇవ్వడం జరిగినది. మన కుల దేవత శ్రీ వాసవి మాత కృప కటాక్షాలతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలతో,పిల్ల పాపలతో హాయిగా జీవించాలని మనసారా కోరుకుంటున్నాం.



# పాండురంగాపురం విలేజ్ హెల్త్ క్లినిక్ తనిఖీ



నంద్యాల మా ప్రతినిధి మే 11 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ చాపిరేవుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాండురంగాపురం విలేజ్ హెల్త్ క్లినిక్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాండురంగాపురం విలేజ్ హెల్త్ క్లినిక్ నందు రోగులకు అందుచున్న సేవల గురించి తెలుసు కున్నారు . వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించ వలెనని ఆదేశాలు జారీ చేశారు . ప్రమాదకర సంకేత లక్షణాలు ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలను గుర్తించి ఉన్నత ఆసుపత్రులకు 108 వాహనం ద్వారా రిఫర్ చేయవలేని వైద్య మరియు ఆరోగ్య సిబ్బందికి సూచించారు . గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం 100% శాతము సాధించవలెనని , డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ కేసులను క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయవలెనని, లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. . మాత శిశు సంరక్షణ సేవలు హెచ్ఎంఐఎస్ పోర్టల్ మరియు సి ఎస్ ఎస్ ఎం పోర్టల్ అప్డేట్ చేయవలెనని ఆదేశించడం జరిగినది. ప్రతి శుక్రవారం డ్రైడే మరియు డ్రైడే నిర్వహించవలెనని ఎన్ సి డి - సిడి సర్వేను పగడ్బందీగా నిర్వహించవలెనని ఆదేశించారు . క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులను రెగ్యులర్ ఫాలో అప్ చేయవలెనని, లేనిచో కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .

# పాఠాలు తొలగిస్తే సైన్స్ చరిత్ర చెరిగి పోతుందాఏ. ఐ. ఎస్. ఎఫ్.



ఆదోని, మే 11విభారె న్యూస్ :కేంద్ర పాలక బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం అమలు పేరుతో విద్యా వ్యవస్థలో డార్విన్ సిద్ధాంతం, మొఘల్ చరిత్ర, గాంధీ, భగత్ సింగ్ వంటి సమర యోధుల చరిత్ర అంశాలను తొలగిస్తూ కాషాయకరణ చర్యలకు పాల్పడటాన్ని నిరసిస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక (సి. పి. ఐ )కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి మందగళ్ళ సాయి కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూదేశంలో ఆర్థిక అసమానతలు ధరలు పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు కర్ణాటక రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికల్లో ఈ దఫా బిజెపిని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. వర్తమాన జీవితానికి చరిత్ర అధ్యయనం అవసరం అని సుల్తాన్ లు ,మొగల్ లు చరిత్ర లేకుండా ఆంగ్లేయుల చరిత్ర వ్రాయడం కష్టం అని , డార్విన్ సిద్ధాంతం తొలగించి పురాణాలు, జ్యోతిష్యం వంటివి చెప్తూ వక్రీకరించి బోధిస్తారా అని ప్రశ్నించారు. భారత దేశ వైవిధ్యం చాలా గొప్పదని సంస్కృతిని చప్పడం కుదరదని అన్నారు. పాఠ్యాంశాల్లో అహేతుక అంశాలు పెట్టడం పై విస్తృతమైన చర్చ జరగాలి అని ఉపాధ్యాయ ,విద్యార్థి, మేధావి వర్గాలు పెద్దన్న పాత్ర పోషించాలని అన్నారు. ఒకే దేశం, ఒకే ఓటు , ఒకే భాష పేరుతో ప్రజల పై అర్ ఎస్ ఎస్ భావజాలాన్ని ప్రదర్శిస్తూ ఉన్నారని , ఇండియాను మరో పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లాగా మత పాలన దేశంగా మార్చే ప్రయత్నాలు అడ్డుకావాల్సి ఉందని అన్నారు. చదువుల తల్లిగా సావిత్రి భాయి పూలే కాదు, సరస్వతి దేవి అంటూ , మనిషి బ్రహ్మ శరీరం నుండి పుట్టాడు అని హిందూ పురాణాలు, కాదు అదాము శరీరం నుండి ప్రక్కటి ఎముక తీసి సృష్టి అని విద్యా బోధన చెప్పే స్థాయిలో దేశం ఉందని అవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏ. ఐ. ఎస్. ఎఫ్. జిల్లా సహాయ కార్యదర్శి :యస్. షాబీర్ భాష, పట్టణ ఉపాధ్యక్షుడు:మల్లికార్జున, నాయకులు:వీరేష్, లక్ష్మీనారాయణ, మంజునాథ్, అభిమిత్ర, శివప్రసాద్ రేడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మే 31 న వాల్మీకుల చలో ఢిల్లీ..



కర్నూలు మా ప్రతినిధి మే 11 విభారె న్యూస్ :-ఈనెల 31 న ఆంధ్రప్రదేశ్ వాల్మీ కుల చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపు ఇచ్చినట్లు వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మద్దూరు సుభాష్ చంద్రబోస్ తెలిపారు. ఈ మేరకు గురువారంనాడు ఎ.పి భవన్ నందు పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వాల్మీకులను ఎస్.టి లో చేర్చాలంటూ గత 15 సంవత్సరాలుగా పోరాడుతున్నామని తెలిపారు. మా పోరాటాల పలితంగా గత మార్చి 24 వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాల్మీకి బోయలను ఎస్.టి లో చేరుస్తూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి సిఫారసు చేశారని

**'జంతర్ మంతర్ లో వాల్మీకుల సంకల్ప దీక్ష..**
**'ఢిల్లీ ఏ.పి భవన్ లో వి.ఆర్.పి.ఎస్ ప్రెస్ మీట్..**
**ఎ.పి వాల్మీకుల ఎస్.టి.రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలి..వి.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపకులు మద్దూరు సుభాష్ చంద్రబోస్..**

గుర్తు చేశారు. కేంద్రప్రభుత్వం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే వాల్మీ కుల ఎస్.టి రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించి చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల మే 31 ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 4 వరకు డిల్లీ జంతర్ మంతర్ లో వాల్మీకుల సంకల్ప దీక్ష చేపడుతున్నామని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడి కర్నూలులో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వాల్మీకుల సమస్యను పరిష్కరిస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ప్రధాని మోడీ ఆంధ్రపదేశ్ వాల్మీకి బోయ ల ఎస్.టి.రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొంద దాకా కేంద్ర ప్రభుత్వం పై ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వాల్మీకుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని మె 31 న జరగబోయే చలో డిల్లీ జంతర్ మంతర్ సంకల్ప దీక్ష లో ఇతర రాష్ట్రాల నుండి కూడా వాల్మీకి నేతలు హాజరవుతారని వాల్మీకి నేతలు డిల్లీ ,పంజాబ్,హర్యన్ రాష్ట్రాలకు చెందిన వాల్మీకి నేతలు రవీందర్ చౌదరి,ప్రియాంక చౌదరి,సుధీర్ కుమార్,రోహిత్,సంజీవ్,అమిత్,కమల్,అభిషెట్,వికాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఆది అరుంధతి తప్పట సంఘం వారు ఆర్థిక సహాయం



నంద్యాల మా ప్రతినిధి మే 11 విభారె న్యూస్ :-తప్పెట కళాకారుడు బోయలకుంట్ల బడితల మధు ఈనెల 5వ తారీఖున అనారోగ్యంతో మరణించాడు. ఆది అరుంధతి తప్పేట కళాకారుల సంఘం నాయకులు బాలసుబ్బయ్య గోపాల్ చౌడయ్య జోసెఫ్ ల ఆధ్వర్యంలో వారి అబ్బాయి మనికి గురువారం నాడు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు .అనంతరం వారు మాట్లాడుతూ తరతరాల నుండి తప్పెటకలను నమ్ముకుని జీవిస్తున్న మాకు ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందించడం లేదని అన్నారు. కల అంతరించిపోతున్న తరుణంలో మా పిల్లలకు ఉద్యోగాలు సాగుకు రెండు ఎకరాల భూమిని కేటాయించాలని ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కమిటీ హాల్ ఒకటి మాకు ఇవ్వాలని అనేక సందర్భాలలో ప్రభుత్వాలకు విన్నవించిన కూడా ఫలితం లేదన్నారు. . ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆది అరుంధతి తప్పట కళాకారుల సంఘం ఆధ్వర్యంలో కళాకారులందరిని కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## 14 ఆదివారం రోజు హనుమజ్జయంతిని పురస్కరించుకొని శ్రీ సుదర్శన శిఖర కలశ ప్రతిష్ఠాపన.

ఎమ్మిగనూరు మే 11 విభారే న్యూస్. 14.05.2023 ఆదివారం శ్రీ హనుమజ్జయంతిని పురస్కరించుకొని పాత ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సుదర్శన శిఖర కలశ ప్రతిష్టాపన నిర్వహించబడును. 12.05.2023 శుక్రవారం నుండి 14.05.2023 ఆదివారం వరకు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. ఆదివారము ఉదయం 09.06 నిమిషాలకు మిధున లగ్న శుభ పుష్కరాంశము నందు కలశ ప్రతిష్ట, ప్రతిష్ఠంగా, పవమాన హోమాదులు, మహా కుంభాభిషేకములు, పూర్ణాహుతి,రుత్విక్ సన్మానము, ఉద్వాసనము, తీర్థ, అన్నప్రసాద వితరణము జరుగును. పై పూజా కార్యక్రమములన్నియు ఋగ్వేదీయ, స్మార్తాగమ, జ్యోతిష్య పండితులు బలకుంది నటరాజ శాస్త్రి ఆచార్యత్వమున నిర్వహించబడును. పై పూజా కార్యక్రమమునకు భక్తులందరూ విరివిగా పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ అర్చకులు బలకుంది నరసింహ శాస్త్రి తెలిపారు.

## ఎల్లార్తి, హ్వాళగుంద పుణ్యక్షేత్రాలకు కర్నూలు -1 డిపో నుండి నూతన సర్వీసులు ప్రారంభం.

కర్నూలు మే 11 విభారే న్యూస్. ఎల్లార్తి, హోలగుంద పుణ్యక్షేత్రాలకు కర్నూలు-1 డిపో నుండి నూతన అల్ట్రా పల్లె వెలుగు సర్వీసులను జిల్లా ప్రజా రవాణా అధికారి టేకి వెంకటరామం ప్రారంభించారు. బస్సు కర్నూలులో సాయంత్రం 4.00 గంటలకు బయలుదేరి నాగలాపురం, కోడుమూరు, దేవనకొండ, పత్తికొండ, ఆస్పరి, ఆలూరు, ఎల్లార్తి గ్రామాల మీదుగా హ్వాలగుంద కు రాత్రి 8.15 గంటలకు చేరను. హాలగుంద లో మరుసటి రోజు ఉదయం 5.00 గంటలకు బయలుదేరి కర్నూలుకు 9.15 గంటలకు చేరును. కర్నూలు నుండి ఎల్లార్తికి పెద్దలకు రు.170 లు, పిల్లలకు రు.85 లు, కర్నూలు నుండి హలగుందకు పెద్దలకు రు. 180 లు, పిల్లలకు రు.90 లు ప్రకారం చార్జీలు వసూలు చేయవలెను.

## ఈ నెల 18 వరకు మీడియా అక్రిడేషన్ ధరఖాస్తులు స్వీకరణ : జిల్లా కలెక్టర్

తిరుపతి, మే 11 విభారె న్యూస్ :-: జిల్లాలో 2023, 2024 రెండు సంవత్సరాల మీడియా అక్రిడేషన్ల కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 18 వరకు అవకాశం కల్పించడం జరిగిందని కలెక్టర్ మరియు జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ లకు అక్రిడేషన్ల మంజూరు నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులు : 38 జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఐ అండ్ పి ఆర్ ) డిపార్ట్మెంట్ తేది. 30.03.2023 జారీ మేరకు ఆన్ లైన్ లో దరఖాస్తు నిమిత్తం లిలిలి.తిజూతీ.జీజూ.ఐనీల.తిని వెబ్ సైట్ అందుబాటులో వుందని , సదరు జి.ఓ. మేరకు జర్నలిస్టులు తమ వివరాలతో పాటు యాజమాన్యాల సిఫారసు లేఖ, అవసరమైన డాక్యుమెంట్లు పిడిఎఫ్ ఫార్మాట్ లో అలాగే పాస్ పోర్ట్ సైజ్ ఫోటో , దరఖాస్తుదారు సంతకం ఫోటో ఫార్మాట్ లో ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని, అనతరం అప్ లోడ్ చేసిన డాక్యుమెంట్లు , డౌన్ లోడ్ చేసిన అప్లికేషన్ , 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కార్యాలయం, తిరుపతి నందు ఈ నెల తేదీ18 లోపు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో తెలియజేసారు.

# 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడియల్ తరగతులు

నంద్యాల మా ప్రతినిధి మే 11 విభారె న్యూస్ :-ఇటీవల 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రెమిడియల్ తరగతులు ప్రారంభించి జూలైలో నిర్వహించనున్న సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యే విధంగా విద్యా బోధన జరపాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో రెమిడియల్ తరగతులు, నాడు నేడు ప్రగతి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రెమిడియల్ తరగతులు ప్రారంభించి పాఠశాల విద్యాశాఖ టైమ్‌టేబుల్ ప్రతిరోజు మూడు సబ్జెక్టులను ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకుమూడు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెమిడీయల్ తరగతుల నిర్వహణపై ప్రతిరోజు మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాఠశాలలను తనిఖీలు నిర్వహించాలన్నారు. నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పెద్ద, చిన్న మరమ్మతుల పనులు జూన్ 10వ తేదీలోగా పూర్తిస్థాయిలో ఏర్పాటై విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పాఠశాలల్లో పెద్ద, చిన్న మరమ్మతులు, కిచెన్ షెడ్, రూఫ్ సీలింగ్, టాయిలెట్ల

**యుద్ధ ప్రాతిపదికన నాడు నేడు నిర్మాణ పనులు**
**పాఠశాల ప్రారంభం రోజు నుండే జగనన్న విద్య కానుక కిట్ల పంపిణీ**
**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**

నిర్మాణం,ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లతో విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, సిబ్బంది కోసం ఫర్నిచర్, పాఠశాలకు పెయింటింగ్, ఆకుపచ్చ సుద్ద బోర్డులు తదితర 8 రకాల పనులు జూన్ 10వ తేదీలోగా 100 శాతం పనులు పూర్తి కావాలని ఇందుకు సంబంధించి ఎంఈఓ, ఏపీఎంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నాడు నేడు పనులకు నిధుల కొరత లేదని జరుగుతున్న పనులపై ప్రతిరోజు ఫోటోలు తీసి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ పనులకు మెటీరియల్ కొరత లేకుండా ఎప్పటికప్పుడు ఇండెంట్ ఇచ్చి తెప్పించుకోవాలన్నారు. పాఠశాల ప్రారంభం రోజు నుండే జగనన్న విద్యా కిట్లను ప్రతి విద్యార్థికి బయోమెట్రిక్ హాజరుతో సమానంగా కిట్లను పంపిణీ చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత అడ్మిషన్ల భర్తీ నిమిత్తం విస్తృత ప్రచారం కల్పించి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్ల ద్వారా సర్వే చేయించి, వారి తల్లిదండ్రులకు ప్రైవేటు పాఠశాలలో కూడా ఉచిత అడ్మిషన్లు జరిగేలా చూడాలని ఆదేశించారు. బడి బయట ఉన్న పిల్లలను




పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి కొరకు అడ్మిషన్లు తీసుకునేటప్పుడు వారి ఆధార్ కార్డు, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ తీసుకోవాలని... అడ్మిషన్ తీసుకునే తరగతికి తగు వయోపరిమితి ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ సెక్టోరల్ అధికారి లలిత, ఇంచార్జ్ డీఈఓ బేగ్, డోన్ డిప్యూటీ డిఇఓ క్రిష్టఫర్, సుజాత, లైజన్ ఆఫీసర్ దానం, సమగ్ర శిక్షా ఈఈ ఈశ్వరయ్య, మున్సిపల్ ఈఈ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190